కరీంనగర్ వార్త

ంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 20, అక్టోబర్ 2026 16 పేజీలు





శక్తి ఆరాధనకు ప్రాధాన్యత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలో దసరా పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. దసరాకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. బతుకమ్మ పండుగ తో పాటు దేవీ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో చేస్తారు. అదేవిధంగా దసరా పర్వదినాన్ని కూడా వైభవపేతంగా జరుపుకుంటారు. హిందువుల ముఖ్యమైన పండుగ దసరా. ఆశ్వయుజ శుద్ధ పాడ్యము నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు జరుపుకున్న అనంతరం విజయదశమి కలిపి దసరా అంటారు.

2 లో

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా

రావణాసురుడిని వధించిన శ్రీరాముడు జమ్మి

చెట్టుపై పాండవులు ఆయుధాలు తిరిగి తీసిన రోజు

దుర్గాదేవి మహిషాసురుడితో యుద్ధం చేసి వధించిన రోజు

షమీ పూజకు

ఏర్పాట్లు సిద్ధం ..

నేడు దసరా పర్వదినం

శాంతిభద్రతల పరిరక్షణే

ప్రథమ కర్తవ్యం...!

నేర నియంత్రణలో నిర్లక్ష్యం వద్దు

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

దసరా వేడుకలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలి

పోలీస్ అధికారులకు సీపీ గౌష్ ఆలం ఆదేశాలు





2లో

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణ, ఆస్తుల భద్రత పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని పోలీసు అధికారులకు సూచించారు. నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో అప్రమత్తత, బాధ్యతాయుత వైఖరి, వృత్తి నైపుణ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

విజయదశమి వేడుకలకు

పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశం.. గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో బందోబస్తుపై క్షేత్రస్థాయి పరిశీలన



2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త: గోదావరిఖని సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న విజయదశమి వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ అధికారులతో కలిసి స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అప్పుల వివాదం... యువకుడిపై కత్తితో దాడి



2లో

ఐదుగురు నిందితుల అరెస్ట్.... రిమాండ్‌కు తరలింపు

48 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులకు స్థానికుల అభినందనలు

శాంతిభద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యం!

నేర నియంత్రణలో నిర్లక్ష్యం వద్దు

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

దసరా వేడుకలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలి

పోలీస్ అధికారులకు సీపీ గౌష్ ఆలం ఆదేశాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణ, ఆస్తుల భద్రత పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని పోలీసు అధికారులకు సూచించారు. నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో అప్రమత్తత, బాధ్యత ాయుత వైఖరి, వృత్తి నైపుణ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో వారాంతపు నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారం, కొత్త నేర చట్టాల అమలు, ఈపెట్టీ కేసుల నమోదు, దసరా పండుగ బందోబస్తు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

కొత్త నేర చట్టాలపై అవగాహన తప్పనిసరి

కొత్త నేర చట్టాలకు సంబంధించిన నిబంధనలు, వివిధవిధానాలపై ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సీపీ సూచించారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా కేసుల నమోదు నుంచి దర్యాప్తు పూర్తి చేసే వరకు ప్రతి దశలో తగిన జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. సాంకేతిక ఆధారాల సేకరణ, సాక్ష్యాల పరిరక్షణ, సంబంధిత పత్రాల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదన్నారు. కేసుల దర్యాప్తు నాణ్యతను పెంచడంతోపాటు నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా వ్యవహరించాలని ఆదేశించారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం

వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి, వాటిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులు పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను శ్రద్ధగా ఆలకించి, చట్టపరిధిలో సత్వర పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగేలా అధికారులు తమ విధులను సమర్థంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు.

దసరాకు పటిష్ఠ బందోబస్తు

దసరా పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జరుపుకునేలా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ ఆదేశించారు. పండుగ సందర్భంగా ప్రజలు అధికంగా



సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, మార్కెట్లు, ఆలయాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పండుగ ఏర్పాట్లను ముందుగానే సమీక్షించి, విధుల కేటాయింపులో స్పష్టతతో వ్యవహరించాలని సూచించారు.

ఈపెట్టీ కేసులపై ప్రత్యేక దృష్టి

చిన్నపాటి నేరాలు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలు, న్యూసెన్స్, అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించకూడదని సీపీ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, ఈపెట్టీ కేసుల నమోదు, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. చిన్నపాటి ఉల్లంఘనలను నిర్లక్ష్యం చేస్తే అవి పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని, అందువల్ల క్షేత్రస్థాయిలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను విజయవంతం చేయాలి

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ సంస్మరణ వారోత్సవాలను అర్థవంతంగా నిర్వహించాలని సీపీ గౌష్ ఆలం సూచించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలు, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు తదితర కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ శాఖ సేవలు, అమరవీరుల త్యాగాల గురించి ప్రజలకు, యువతకు తెలియజేసేలా కార్యక్రమాలు రూపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణలో సంబంధిత అధికారులు బాధ్యత తీసుకొని, వాటిని విజయవంతం చేయాలని ఆదేశించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు బాధితులకు భరోసా ఇచ్చేలా వ్యవహరించాలని సీపీ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రతి సమస్యను బాధ్యతతో పరిశీలించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో క్షేత్రస్థాయి సిబ్బంది పాత్ర కీలకమని, అధికారులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నేర నియంత్రణ, ప్రజా భద్రత, సమర్థవంతమైన పోలీసింగ్ లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

శక్తి ఆరాధనకు ప్రాధాన్యత

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా

రావణాసురుడిని వధించిన శ్రీరాముడు జమ్మి

చెట్టుపై పాండవులు ఆయుధాలు తిరిగి తీసిన రోజు

దుర్గాదేవి మహిషాసురుడితో యుద్ధం చేసి వధించిన రోజు

షమీ పూజకు ఏర్పాట్లు సిద్ధం

నేడు దసరా పర్వదినం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలో దసరా పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. దసరాకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. బతుకమ్మ పండుగ తో పాటు దేవీ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో చేస్తారు. అదేవిధంగా దసరా పర్వదినాన్ని కూడా వైభవపేతంగా జరుపుకుంటారు. హిందువుల ముఖ్యమైన పండుగ దసరా. ఆశ్వయుజ శుద్ధ పాడ్యము నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు జరుపుకున్న అనంతరం విజయదశమి కలిపి దసరా అంటారు. శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ దసరా. శరదృతువు ఆరంభంలో ఈ పండుగ వస్తుంది. ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతి దేవికి తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవికి ఆ తర్వాత మూడు రోజులు సరస్వతి దేవిని పూజిస్తారు. చరిత్ర ప్రకారము రాముడు రావణుని పై గెలిచిన సందర్భంగా పాండవులు వనవాసం వెళ్తూ జమ్మిచెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు దసరాగా పేర్కొంటారు. ఈ సందర్భంలో రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయటము ఆనవాయితీ. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని



వధించి విజయాన్ని పొందిన సందర్భంగా పదవరోజు ప్రజలంతా సంతోషంగా దసరా పండుగను జరుపుకున్నారు. దుర్గాదేవి చేతిలో మహిషాసురుడు అతడైన సందర్భంగా దసరా పర్వదినాన్ని ప్రజలు జరుపుకుంటారు. దసరా ఉత్సవాలను దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. దుర్గాష్టమి, మహర్నవమి, దసరా పర్వదినాన్ని జరుపుకుంటారు. మహానవమి రోజు వాహనాలు, యంత్రాలు, పనిముట్లకు ఆయుధ పూజ చేస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటారు. శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. రావణాసురుడి చేతిలో అపహరణకు గురైన సీతాదేవిని రక్షించేందుకు శ్రీరాముడు రామనుడుతో యుద్ధం చేసి రావణాసురుని వధిస్తాడు. ఈ విజయానికి గుర్తుగా దసరా పర్వదినాన్ని జరుపుకుం టారు. మహాభారతంలో పాండవులు తమ అజ్ఞాతవాసం పూర్తి చేసుకుని జమ్మి చెట్టుపై దాచిన తమ ఆయుధాలను వెలికి తీసి పూజించిన రోజును కూడా విజయదశమి అని పేర్కొంటారు. ఈ నేపథ్యంలోనే దసరా పర్వదినం రోజున షమీ పూజ నిర్వహిస్తారు. జమ్మి చెట్టు వద్దకు వెళ్లి పూజలు చేస్తారు. విజయాలు సాధించాలని వేడుకుంటారు. కొత్త వాహనాలను కొనుగోలు చేస్తారు. ఆయుధ పూజలు ఘనంగా నిర్వహిస్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు షమీ పూజలు కూడా నిర్వహిస్తారు. ఈ మేరకు ఆలయాల నిర్వాహకులు ఏర్పాటు సిద్ధం చేశారు. షమీ పూజ సందర్భంగా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు. కొత్త దుస్తులను ధరిస్తారు. ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. షమీ పూజల నేపథ్యంలో వివిధ ఆలయాల కమిటీల సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. నేడు కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులు, స్నేహితుల నడుమ దసరా పర్వదిన వేడుకలు ఆనందోత్సవాలతో ప్రజలు జరుపుకోనున్నారు.



విజయదశమి వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశం

గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో బందోబస్తుపై క్షేత్రస్థాయి పరిశీలన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త: గోదావరిఖని సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న విజయదశమి వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ అధికారులతో కలిసి స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేడుకల్లో భాగంగా రావణ కటౌట్ దహనం, క్రాకర్ షో, సినీ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రూట్ క్లియరెన్స్, వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని, వీఐపీల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు సిద్ధం చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్ర సేనారెడ్డిని ఆదేశించారు. కార్యక్రమం ముగిసే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

అప్పుల వివాదం... యువకుడిపై కత్తితో దాడి

ఐదుగురు నిందితుల అరెస్ట్.... రిమాండ్‌కు తరలింపు

48 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులకు స్థానికుల అభినందనలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగివ్వాలని అడిగినందుకు ఓ యువకుడి పై కత్తితో దాడి చేసిన ఘటనలో ఐదుగురు నిందితులను జమ్మికుంట పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి బటన్ కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం... వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన ఎట్టపు మహేష్ (34) ఏడేళ్లుగా జమ్మికుంట బస్టాండ్ సమీపంలో ఖిరిషి మొబైల్ షాపీఖి నిర్వహిస్తున్నాడు. ఐదేళ్ల క్రితం తన స్వగ్రామానికే చెందిన చిన్నాల రమేష్ వద్ద మహేష్ రూ. 5 లక్షలు వడ్డీకి అప్పుగా తీసుకున్నాడు. డబ్బులు తిరిగి చెల్లించాలని రమేష్ పలుమార్లు అడిగినా మహేష్ పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఈనెల 17వ తేదీ సాయంత్రం మొబైల్ షాప్ వద్ద అప్పు విషయమై ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన రమేష్ తమ్ముడు చిన్నాల అనిల్‌పై ఎట్టపు మహేష్, అతడి బావమరిది మాకోటి శ్రీకాంత్ (28), కోరపల్లి సాయి (22), పల్లవేన రాజు (21), నరెంగుల మహేష్ (19) మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ క్రమంలో బటన్ కత్తితో అనిల్ మెడపై బలమైన గాయం చేశారు.

48 గంటల్లోనే పట్టివేత...

ఈ దాడి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్, ఎస్ఐ జె. రవి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. కేవలం 48 గంటల్లోనే ప్రధాన నిందితుడు ఎట్టపు మహేష్‌తో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దాడికి ఉపయోగించిన బటన్ కత్తిని స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ... చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కత్తితో దాడికి పాల్పడిన ఈ ఐదుగురు నిందితులపై రౌడీ షీట్ నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, పక్కా వ్యూహంతో కేవలం 48 గంటల్లోనే కేసును ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్ సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందించారు.



రాజకీయంగా ఎదుర్కోలేకనే ప్లెక్సీల చింపివేత...!

పోలీసులకు ఫిర్యాదు చేసిన సంతోష్ కుమార్

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయంగా ఎదుర్కోలేకనే తన ప్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారని తెలంగాణ రక్షణ సేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సంతోష్ కుమార్ యాదవ్ ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ కి ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... శనివారం స్థానిక ప్రకాష్ సైకిల్ స్టోర్ పైన ఉన్న హోర్డింగ్‌పై తన ప్లెక్సీని ఏర్పాటు చేయగా, ఆదివారం సాయంత్రం కొందరు దుండగులు ఉద్దేశపూర్వకంగా దానిని చింపివేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఒక బిసి నాయకుడిగా ప్రజల్లోకి వెళ్తూ అనతికాలంలోనే గుర్తింపు తెచ్చుకుంటున్న తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు. తన రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులపైనే తనకు అనుమానాలు ఉన్నాయని, అయితే పోలీసుల విచారణలో అసలు వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్లెక్సీలు చింపివేసినంత మాత్రాన తన ఆత్మవిశ్వాసాన్ని, తన పోరాటాన్ని, ప్రజల కోసం పనిచేయాలనే తన దృఢ సంకల్పాన్ని ఎవరూ చింపివేయలేరని ఆయన స్పష్టం చేశారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది



వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, కేవలం ప్రజల సమస్యల పరిష్కారం కోసమేనని ఉద్ఘాటించారు. ఈ ఘటన వెనుక ఎవరున్నారో పోలీసులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారిలో ఆయన వెంట హైకోర్టు న్యాయవాది, పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ శ్రావణ్ కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు దీటి రమేష్, బండ అశోక్, బింగి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యాల పాటలతో

మండలం పులకరింపు!

పూల పండుగలో ఆడపడుచుల ఆటపాటలు

తీరొక్క పూలతో బతుకమ్మల పేర్పు.. గౌరమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు

సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన సద్దుల సంబురం

జూలపల్లి, ప్రభాతవార్త: పూలను పూజించే పండుగ.. ప్రకృతిని ఆరాధించే వేడుక.. ఆడపడుచుల ఆటపాటలతో పల్లెల్లో వెల్లివిరిసే సంబురం.. ఇదే సద్దుల బతుకమ్మ ప్రత్యేకత. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో జూలపల్లి మండలం పులకరించింది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు, ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడ చూసినా పూల పరిమళాలు, ఉయ్యాల పాటలు, కోలాటాల సందడి కనిపించింది. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలాడుతూ పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. తీరొక్క పూలతో బతుకమ్మల పేర్పుసద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు ఉదయాన్నే తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చి ప్రకృతిలో లభించే వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. ఒక్కో వరుసలో ఒక్కో రంగు పూలను అమరుస్తూ, గోపురాకారంలో తీర్చిదిద్దిన బతుకమ్మలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పూలను పేర్చడంలో మహిళలు చూపిన నైపుణ్యం, సృజనాత్మకత పండుగ ప్రత్యేకతను చాటిచెప్పాయి. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, పసుపు కుంకుమలతో బతుకమ్మలను అలంకరించి గౌరమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉయ్యాల పాటలతో పల్లెల్లో సందడిసాయంత్రం వేళ మహిళలు, ఆడపడుచులు తమ బతుకమ్మలను ఒకచోట చేర్చి సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టూ వలయాకారంగా నిలబడి లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఉయ్యాల పాటలు ఆలపించారు. తరతరాలుగా వస్తున్న జానపద గీతాలను పాడుతూ గౌరమ్మను కీర్తించారు. పెద్దలు పాడిన పాటలకు యువతులు గొంతు కలపడంతో పల్లె వాతావరణం మరింత సందడిగా మారింది. కోలాటాలు, ఆటపాటలతో మహిళలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. పండుగలో చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది. కుటుంబాలు చల్లగా ఉండాలని గౌరమ్మకు మొక్కులుబతుకమ్మను గౌరమ్మ స్వరూపంగా భావించే మహిళలు తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యుల క్షేమం కోసం అమ్మవారిని వేడుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పూలతో గౌరమ్మను కొలుస్తూ మహిళలు తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. సంప్రదాయాలకు వారధిగా బతుకబ్బతుకమ్మ పండుగ కేవలం పూల వేడుక మాత్రమే కాకుండా మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారు ఒకచోట చేరి ఆనందాన్ని పంచుకునే అపురూప సందర్భంగా ఈ పండుగ నిలుస్తోంది. ఆధునిక జీవనశైలిలోనూ పూర్వీకుల సంప్రదాయాలను కొనసాగిస్తూ మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం విశేషం. జూలపల్లి మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు పల్లె సంస్కృతిని ప్రతిబింబించడంతో పాటు ఆడపడుచుల ఆత్మీయతను చాటిచెప్పాయి. ఉయ్యాల పాటల మధురిమలు, పూల అందాలు, మహిళల కోలాహలంతో మండలమంతా పండుగ వాతావరణం నెలకొంది.

ఇసుకపై ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రరూపం

బతుకమ్మ సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా సాండ్ ఆర్ట్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: పట్టణంలోని పెద్ద చెరువు వద్ద నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రరూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇసుకపై ఎమ్మెల్యే చిత్రాన్ని కళాత్మకంగా తీర్చిదిద్దారు. సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా రూపొందించిన సాండ్ ఆర్ట్ చూపరులను ఆకట్టుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేళ ఇసుకపై రూపొందించిన ఈ చిత్రరూపం సందర్శకులను అలరించింది.



నేరాలు-దారుణాలు

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

పెద్దపూర్‌లో విషాద ఘటన.. పోలీసులకు తండ్రి ఫిర్యాదు



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మద్యానికి బానిసైన ఓ యువకు డు ఉరివేసుకుని మృతి చెందా డు. వివరాల్లోకి వెళితే.. పెద్దపూ ర్ గ్రామానికి చెందిన కొత్తూరు లచ్చయ్య (60) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నాడు. ఆయనకు ఇద్దరు కుమా రులు కాగా,పెద్ద కుమారుడు ఆరేళ్ల క్రితం మృతి చెందాడు.చిన్న కుమారుడు కొత్తూరు విజయ్ (26) మద్యానికి బానిసై తరచూ మద్యం మత్తులో ఉండేవాడని తండ్రి తెలిపాడు.గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా విజయ్ అక్టోబర్ 18న ఉదయం నుంచి మద్యం సేవించినట్లు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు.రాత్రి ఇద్దరూ బతుక మ్మల వద్ద ఉండగా,తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో కుమారుడు అక్కడ కనిపించాడని తెలిపాడు.అనంతరం ఉదయం 4 గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికి తలుపులు లోపలి నుంచి వేసి ఉన్నాయని, ఎంత పిలిచినా కుమారుడు తలుపులు తీయకపో వడంతో ఇంటి ముందు ఉన్న ఆటోలో నిద్రపోయానని వివరించాడు. ఉదయం సుమారు 6 గంటల సమయంలో నిద్రలేచి మళ్లీ కుమారుడిని పిలిచినా స్పందించకపోవడంతో కిటికీలో నుంచి చూడగా,ఇంట్లోని వాసానికి చీరతో ఉరివేసుకుని కనిపించాడని తండ్రి తెలిపాడు.వెంటనే కేకలు వేయడంతో గ్రామానికి చెందిన పలువురు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని కిందికి దించారు.అనంతరం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తన కుమారుడి మృతిపై ఎవరి మీదా ఎలాంటి అనుమానం లేదని కొత్తూరు లచ్చయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాల్సి ఉంది.

పూల సోయగం..

పాటల సందడి!

తేలుకుంటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

జూలపల్లి,ప్రభాతవార్త: పూల పండుగ బతుకమ్మ సంబరాలతో తేలుకుంట గ్రామం సందడిగా మారింది.ఈ మేరకు ఆదివారం తేలుకుంట లోని ప్రధాన కూడళ్లతో పాటు వివిధ ప్రాంతాల్లో ఆడపడుచులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే తీరొక్క పూలను సేకరించి,అందంగా బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళ తమ పరిసరాల్లోని కూడళ్ల వద్దకు బతుకమ్మలతో చేరుకున్న మహిళలు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు.బతుకమ్మ పాటలు పాడుతూ,కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.మహిళల ఆటపాటలతో ఆయా ప్రాంతాలు మారుమోగాయి.రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడంతో తే లుకుంట గ్రామం పండుగ శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చైర్మన్ నాంపల్లి స్వామి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పల్లగుట్ట ఆలయాల నిర్మాణానికి రూ.2.16 లక్షల విరాళం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ పరిధిలోని పల్లగుట్టపై నిర్మాణంలో ఉన్న దేవాలయాలకు విరాళాల పరంపర కొనసాగుతోంది. గ్రామానికి చెందిన మామిడి గోవర్ధన్ సోమవారం రూ.2 లక్షల 16 వేల విరాళాన్ని అందజేశారు. ఆలయాల నిర్మాణ పనుల కోసం ఈ మొత్తాన్ని పల్లగుట్ట దేవాలయాల కమిటీ సభ్యులకు అందించి తనవంతు సహకారం ప్రకటించారు.పల్లగుట్టపై దేవాలయాల నిర్మాణానికి గ్రామస్థులు, భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూతనిస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్న దాతలను గ్రామస్థులు అభినందించారు. పల్లగుట్టపై దేవాలయాల నిర్మాణం పూర్తయితే భీమారం మండలంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు భక్తులను ఆకర్షించే పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొందుతుందని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నమనేని సత్యారావు, కొండ కిషన్ గౌడ్, తేలు నరేష్, హన్మండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన షాదుల్లాకు మిత్రబృందం ఆర్థిక సాయం

రూ.13 వేల ఆర్థిక సహాయం అందించిన పుంగి బాయ్స్ వెంకట్రావు పేట్ టీమ్



భీమారం, ప్రభాతవార్త: తల్లిదండ్రులను కోల్పోయి కష్టాల్లో ఉన్న మిత్రుడు షాదుల్లాకు పుంగి బాయ్స్ వెంకట్రావుపేట్ టీమ్ అండగా నిలిచింది. భీమారం మండలం వెంకట్రావుపేట్‌కు చెందిన షాదుల్లా తండ్రి 2026 ఫిబ్రవరి 20న మృతి చెందగా, ఆ బాధ నుంచి తేరుకోకముందే అక్టోబర్ 15న తల్లిని కూడా కోల్పోయాడు. ఈ విషాద పరిస్థితుల్లో అతనికి మనోధైర్యాన్ని అందించడంతో పాటు ఆర్థికంగా కొంత తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో మిత్రబృందం సభ్యులు తమ వంతుగా రూ.13వేల ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయం అందించినట్లు బృంద సభ్యులు తెలిపారు.తల్లిదండ్రులను కోల్పోయిన షాదుల్లా ఈ కష్టకాలం నుంచి ధైర్యంగా బయటపడి, భవిష్యత్తులో మంచి జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. సాటి మనిషికి సాయం చేయడమే నిజమైన మానవత్వమని చాటిచెప్పిన పుంగి బాయ్స్ వెంకట్రావుపేట్ టీమ్ సభ్యుల సేవాభావాన్ని పలువురు అభినందించారు.

మన్నెగూడెంలో దాండియా సందడి..

శ్రీ మాత సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా దాండియా పోటీలు



భీమారం, ప్రభాతవార్త: భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీ మాత సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు, బాలికలకు నిర్వ హించిన దాండియా పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగు రంగుల సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంగీతానికి అను గుణంగా లయబద్ధంగా సాగిన దాండియా నృత్యాలు గ్రామంలో పండుగ శోభను నింపాయి. మహిళలు, బాలికల ఉత్సాహభరిత ప్రదర్శనలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది.

ప్రమాదాలకు నిలయంగా ఎస్సారెస్పీ బ్రిడ్జి

మాచాపూర్-గుమ్లాపూర్ వంతెనపై గుంతలు..

మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి





మేడిపల్లి, ప్రభాతవార్త: మేడిపల్లి మండలం లోని మాచాపూర్ -గుమ్లాపూర్ గ్రామాల మధ్య ఉన్న ఎస్సా రెస్పీ బ్రిడ్జి దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. వంతెనపై రహదారి దెబ్బతిని గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో చిన్నచిన్న ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టకపోతే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన మీదుగా నిత్యం ద్విచక్ర వాహనాలు, కార్లు ఇతర వాహనాలపై ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళల్లో, వాహనాల రద్దీ సమయంలో ప్రమాద ముప్పు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కోరుట్ల నుంచి మాచాపూర్, దమ్మన్నపేట, మన్నెగూడెం, లింగంపేట, గోవిందారం, మోత్కూరావుపేట తదితర గ్రామాలకు ఈ రహదారి కీలక అనుసంధానంగా ఉంది. కోరుట్ల నుండి మన్నెగూడెం మీదుగా భీమారం మండల కేంద్రానికి వెళ్లే ప్రజలకు కూడా ఈ మార్గం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇన్ని గ్రామాలకు రాకపోకలకు ముఖ్యమైన వంతెన దెబ్బతిన్నప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సా రెస్పీ బ్రిడ్జికి సంబందించిన వివిధ శాఖల అధికారులు వంతెనను క్షేతస్థాయిలో పరిశీలించి, దాని ప్రస్తుత స్థితిపై సాంకేతిక తనిఖీలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో జువ్వాడి ప్రత్యేక పూజలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త: కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనునిత్యం నిర్వహిస్తున్న సుదర్శన హవనం (హోమం) సోమవారంతో పరిసమాప్తమై పూర్ణాహుతి వేడుకలు నిర్వహించగా ఇట్టి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఆయన సతీమణి విజేత కుమారుడు ఆశ్విత్ తో కలిసి ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహా చారి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం అయినటువంటి శ్రీ వేంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, చిట్యాల పద్మ, గోడికే రాములు, చిలువేరి విజయ్ కుమార్, ఆలయ ఈవో ఎం విక్రమ్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు





శ్రీ సాయిబాబా పుణ్యతిథి వేడుకలకు సర్వం సిద్ధం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ సాయిరాం ఆలయము ఈనెల 21 బుధవారం నిర్వహించే పుణ్యతిథి వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు, సదుపాయం అన్న దానం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పుణ్యస్థితి వేడుకల సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టనున్నారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిని దర్శించుకోవాలని ఆలయ ఈఓ అనూష తెలిపారు. పుణ్యతిథి వేడుకలకు వచ్చే భక్తులకు ఆలయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై కావాలని సూచించారు

ఒడ్యాడ్‌లో భక్తిశ్రద్ధలతో మహా చండీ హోమం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో మహా చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాల నడుమ హోమాది పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిపారవశ్యంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మహా చండీ హోమంలో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు, భవానీ స్వాములు పాల్గొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు వేడుకున్నారు.

శమీ పూజ నిర్వహించే ప్రాంతం పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల సంగేం రోడ్డు లో ఆనవాయితీగా వస్తున్న శమీ పూజ నిర్వహించే ప్రాంతాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, వెంకటేశ్వర దేవాలయ అధ్యక్ష, కార్యవర్గంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి స్వామి వారు అశ్వవాహనం పై ఊరేగుతూ కోరుట్ల సంగేం రోడ్డు వాగు బొడ్డున గల శమీ చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజలకు శమీ ఆకులను అందజేస్తారన్నారు. దృఢమైన సంకల్పం పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ, రియాజ్, యూత్కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, వెంకటేశ్వర దేవాలయ ఈవో ఎం విక్రమ్, అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, చిట్యాల పద్మ, రాములు, చిలివేరి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి





మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

అమ్మవారి ఆశీస్సులు మెట్ పల్లి ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సందర్శించారు. ఆయా మండపాల వద్ద దుర్గామాత విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పట్టణంలోని వివిధ మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు,అన్నదానాలు కొనసాగుతున్నాయి. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా దుర్గామాత మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా

మాంసం విక్రయిస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలో మాంసం విక్రయదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. వెటర్నరీ డాక్టర్ అనుమతి లేకుండా గొర్రెలు, మేకలను వధించి మాంసం విక్రయించరాదని సూచించారు. అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా మాంసం విక్రయాలు జరిపే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘిస్తూ మాంసం విక్రయాలు చేస్తున్నట్లు ఆర్డీవోకు, మున్సిపల్ కు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. తెలంగాణ పురపాలక సంఘం చట్టం–2019 ప్రకారం నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. పట్టణంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం విక్రయదారులు నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో కోరారు.



మహాశక్తి ఆలయంలో ఘనంగా చండీ హోమం.

హోమం అనంతరం భవానీ దీక్ష విరమించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ప్రభాతవార్త : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మహాశక్తి ఆలయంలో చండీ హోమం నిర్వహించారు. హోమం అనంతరం భవానీ దీక్షను విరమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని బండి సంజయ్ పేర్కొన్నారు. కాలాలు, యుగాలు మారినా చివరికి చెడుపై మంచే విజయం సాధిస్తుందని అన్నారు. విజయదశమి పండుగ ప్రజల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ దసరా పండుగను సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కేంద్ర మంత్రి ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో సంతోషం వెల్లివిరియాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.







భవానీ అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి, ప్రభాతవార్త: ధర్మపురిలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివాలయం, నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన చండీ హోమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని భవానీ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం మంజూరు చేసిన వేతన పెంపు పత్రాలను మంత్రి అందజేశారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, దేవస్థాన మాజీ చైర్మన్ జక్కు రవీందర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నిమజ్జనానికి, దసరకు ఘనంగా ఏర్పాట్లు : మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్, ప్రభాతవార్త : కరీంనగర్ నగరపాలక సంస్థ ద్వారా దుర్గమాత విగ్రహాల నిమజ్జన మహోత్సవానికి, దసర పండగకు సర్వం సిద్ధం చేశామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ వెల్లడించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 21వ తేదీన నగరంలో వైభవంగా జరగనున్న దుర్గమాత నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో సోమవారం సంబంధిత అధికారులతో కలిసి పలు నిమజ్జన పాయింట్లను సందర్శించి, పరిశీలించారు. మానకొండూర్, కొత్తపల్లి నిమజ్జన పాయింట్ల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను మేయర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు నగర వ్యాప్తంగా జరిగే దసర ఉత్సవాలకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరిగింది. గిద్దెపెరుమాండ్ల దేవాలయం తో పాటు పలు ఆలయాల్లో శమిపూజ కార్యక్రమానికి కావల్సిన సౌకర్యాలు కల్పించి... దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేదుకు చర్యలు చేపట్టడం జరిగింది . ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... నగర ప్రజలు విజయదశమి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రేపు జరగబోయే దసర ఉత్సవాలను, దుర్గమాత నిమజ్జనం ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు గణేష్, బతుకమ్మ నిమజ్జనాలను ఎలాగైతే ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు కలగకుండా ముగిసాయో... దుర్గమాతల విగ్రహాల నిమజ్జనాలను కూడ అదే స్థాయిలో ముగిసేలా కట్టుదిట్టమైన చర్యలు తీస్కోవడం జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా బతుకమ్మ దసరా, దుర్గమాతల నిమజ్జనం ఏర్పాట్లకు నగరపాలక సంస్థ 3 కోట్ల నిధులు కేటాయించి... భారీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా మానకొండూర్, కొత్తపల్లి నిమజ్జనం వద్ద ఏర్పాటు చేసి విగ్రహాల నిమజ్జనం వేగవంతంగా, సురక్షితంగా జరిగేందుకు తగినన్ని క్రేన్లను సిద్ధం చేశామని తెలిపారు. నిమజ్జనం ప్రాంతంలో భారీ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, స్టోన్ డస్టుతో వాహనాల రాకపోకలకు, భక్తుల కు ఇబ్బందులు లేకుండా చదును చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీటి వసతి, చక్కటి పారిశుధ్య పనులు, చుట్టు భారికేడింగ్, గజ ఈతగాళ్ళు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఉత్సవ కమిటీల సభ్యులు, భక్తులు ప్రశాంత వాతావరణం నిమజ్జనం పాయింట్లను వినియోగించుకొని దుర్గమాత నిమజ్జనాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముగించేలా నగరపాలక సంస్థ కు సహాకరించాలని పిలుపు నిచ్చారు.





ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణిఎంపిడివో మహేందర్ రెడ్డి.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో మహేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై 9దరఖాస్తు లు వచ్చినట్లు, అందులో రెవెన్యూ 2,మున్సిపల్ 2,హౌసింగ్ 1,విద్యుత్ శాఖ 1,ఇరిగేషన్ 2,ఆరోగ్య శాఖ 1,దరఖాస్తు లు తీసుకోవడం జరిగిందని ఎంపిడివో తెలిపారు. ఈకార్యక్రమ లో విద్యుత్ శాఖ రూరల్ ఏ.ఈ బండారి



రమేష్,ఏపీవో లక్ష్మ య్య, పశు వైద్యాధికారి డాక్టర్ అశ్విని,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ముగ్గురి దరఖాస్తు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం రోజున ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లో నిర్వహించబడింది. ప్రజావాణిలో ప్రజల నుండి మూడు స్వికరించడం జరిగిందనీ రెవిన్యూ డిపార్ట్మెంట్, హౌసింగ్ డిపార్ట్మెంట్, డి ఆర్ డి ఏ డిపార్ట్మెంట్ లకు వచ్చాయని సంబంధిత శాఖ వారు పరిష్కారానికి త్వరితగతిన స్పందించాలని ఎంపీడీఓ గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో గల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సైప్రస్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మిడిల్ ఈస్ట్ లోని సైప్రస్ దేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారి విక్కీ గ్లోబల్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.కాగా సైప్రస్ దేశంలో తెలుగు జాతి ఆడపడుచుల బతుకమ్మ పండగ నృత్యాలు చేస్తూసంబరంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువతి యువకులు పాల్గొనగా.. గ్లోబల్ కన్సల్టెన్సీ అధ్యక్షులు మహేష్ యాదవ్,ఉపాధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మాంసం విక్రయిస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లి పట్టణంలో మాంసం విక్రయదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. వెటర్నరీ డాక్టర్ అనుమతి లేకుండా గొర్రెలు, మేకలను వధించి మాంసం విక్రయించరాదని సూచించారు. అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా మాంసం విక్రయాలు జరిపే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘిస్తూ మాంసం విక్రయాలు చేస్తున్నట్లు ఆర్డీవోకు, మున్సిపల్ కు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. తెలంగాణ పురపాలక సంఘం చట్టం-2019 ప్రకారం నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.పట్టణంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం విక్రయదారులు నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో కోరారు.

జమ్మికుంటలో ఘనంగా తోపుడు బండ్ల పంపిణీ

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

..పాడి శాలినిరెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు అండగా

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సేవా...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలో ఉపాధి కోసం తోపుడు బండ్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు అండగా నిలుస్తూ, వారి జీవనోపాధికి తోడ్పడాలనే సదుద్దేశంతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో, వారి సతీమణి పాడి శాలిని రెడ్డి జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా నిరుపేదలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే చేసిన కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి, పాడి శాలిని రెడ్డికి జమ్మికుంట పట్టణ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ జావిద్ అలీ, కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, ఇతర మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీల సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందేలా పోలీస్‌శాఖ కృషి

-ఆయుధపూజలో జిల్లా కలెక్టర్,ఎస్పీ

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

విజయదశమి వేడుకల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శబరీష్ ఆయుధ,వాహన పూజలునిర్వహించి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధాలకు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎం.టి.) విభాగంలో పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ డా.శబరీష్ తన సతీమణి జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్‌తో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటారన్నారు. విజయదశమి ధర్మానికి,ధైర్యానికి,విజయానికి ప్రతీకగా నిలిచే పండుగ అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ప్రతి కుటుంబంలో శాంతి,సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలు తమ లక్ష్యాలను సాధిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ప్రజల రక్షణే లక్ష్యంగా పోలీస్ విధుల్లో కీలకమైన ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రజల ప్రాణ,ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది మరింత నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు.విధి నిర్వహణలో ధైర్యం, క్రమశిక్షణ, అప్రమత్తతతో వ్యవహరిస్తూ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించాలని సూచించారు. విజయదశమి పండుగ పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో ఆనందం,ఆరోగ్యం,విజయాలను తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో మహబూబాబాద్ జిల్లాలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



కల్పవృక్షంపై శ్రీ వెంకటేశ్వర స్వామి



ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త

దసరా నవరాత్రోత్సవాల సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం రోజున శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు కల్పవృక్షంపై ఊరేగారు. కోరిన కోరికలు తీర్చే ఆ వెంకటేశ్వర స్వామి వారిని గౌరమ్మ కొలుస్తున్నట్టుగా వున్న స్వామి వారు కల్పవృక్షంపై ఊరేగారు భక్తులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ అట్టి మంత్ర ముగ్ధమైన మనోహర సుందర రూపాన్ని తిలకిస్తూ భక్తులు పరవశించిపోయారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉత్సవ కమిటి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

.మహిషాసుర మర్దనం గావించిన దుర్గాదేవి



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని దుర్గా దేవి సేవా సమితి మరియు మున్నూరు కు యూత్ మంటపాల నుండి "దుర్గాదేవి స్వరూపం"లో అమ్మవారు మహిషాసుర మర్ధనార్థం గ్రామ పుర వీధుల గుండా బయలుదేరారు. భక్తులు అమ్మవారికి మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. తదనంతరం అమ్మవారు మహిషాసుర మర్దనం గావించి రాజరాజేశ్వరి అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో దుర్గా దేవి సేవా సమితి అధ్యక్షులు గూడ రాజారెడ్డి, ఉపాధ్యక్షులు అలిశెట్టి రాజారెడ్డి, ధనుంజయ్ రాము రవీందర్ రాములు రమేష్, నరేష్ మున్నూరు కాపు యూత్ కమిటి అధ్యక్షులు సుంకేం భూమేష్, జంగిలి నిఖిల్, నరేష్, రాజేష్, సాగర్ మరియు ఆయా కమిటీల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

మహిషాసురమర్దిని అవతారంలో దుర్గాదేవి దర్శనం

మంగపేట అక్టోబర్19, ప్రభాతవార్త:

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు దుర్గాదేవిని మహిషాసురమర్దిని అవతారంలో అలంకరణ చేసి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మహిషాసురుడిని సంహరించి ధర్మాన్ని, సత్యాన్ని స్థాపించిన శక్తిస్వరూపిణిగా అమ్మవారిని భక్తులు కొలిచారు. కమలాపురం లోని రామాలయం, బంగారు మైసమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా మంగపేటలో ఉమా చంద్రశేఖర ఆలయం లో, బోరునర్సాపురం రామాలయం, పలు ఆలయాలల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

జియో నెట్వర్క్ తో గ్రామ ప్రజల ఇబ్బందులు



ముస్తాబాద్ ప్రభాత వార్త:

తేర్లమద్ది గ్రామములో జియో నెట్వర్క్ లేక తెర్లు మద్ది గ్రామములో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ బిఆర్ఎస్ నాయకులు బైతినవీన్ తన ఆవేదనను వ్యక్తం చేశాడు.గ్రామములో సుమారు 650 మంది జియో వినియోగదారులు ఉన్నప్పటికీ జియో నెట్వర్క్ సరిగా అందక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సాయంత్రం నాలుగు గంటల తరువాత ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతున్నాయని ఫోన్ కాల్స్ కలవడం లేదని అన్నారు.నెట్వర్క్ సమస్యతో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు.వెంటనే గ్రామములో జియో సిగ్నల్ ను గ్రామ ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రపంచ తెలుగు సాహితీ మహోత్సవాలకు ఉపాధ్యాయునికి ఆహ్వానం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని ముస్కాన్‌పేటకు చెందిన వాణీనికేతన్ పాఠశాల ఉపాధ్యాయుడు,తెలుగు సాహితీవేత్త తునికి తిరుపతికి అరుదైన గౌరవం దక్కింది.శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్‌లోని ధవళేశ్వరంలో నిర్వహించనున్న 8వ ప్రపంచ తెలుగు సాహితీ మహోత్సవాలకు ఆయనకు ఆహ్వానం అందింది.ప్రపంచ కవి సమ్మేళనంతో పాటు సాహితీ సదస్సులు,పుస్తకావిష్కరణలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఈ మహోత్సవాల్లో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా తిరుపతి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు సహకరిస్తున్న వాణీనికేతన్ పాఠశాల శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనిధి మేడమ్‌కు ధన్యవాదాలు తెలిపారు.ప్రపంచ వేదికపై తెలుగు సాహితీ వైభవాన్ని చాటిచెప్పి జిల్లా,మండలానికి మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని తిరుపతి పేర్కొన్నారు.

దుర్గా మండపాలలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక పూజలు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణం లోని పలు దుర్గా మండపలలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. 6వ వార్డులోని శ్రీ కనకదుర్గ అంబా భవాని దేవాలయంలో , 39 వార్డులోని శ్రీ కంచి కామాక్షి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లను అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గ అంబ భవాని దేవాలయం ఆధ్వర్యంలో, శ్రీ కంచి కామాక్షి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణంలో లోక కళ్యాణార్థం దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎంతో భక్తిశ్రద్ధలతో యజ్ఞ యాగాలను అమ్మవారిని నిత్యం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ ని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు దూడం రజనీ , ఆకుల స్వప్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి వెంకన్న , మాజీ కౌన్సిలర్ చిలక నారాయణ, పోరండ్ల రమేష్ , బూర భాస్కర్ , కన్నె రమేష్ , శంకర్ ,

ప్రజావాణిలో 35 దరఖాస్తుల స్వీకరణ



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 35 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓ లు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 13 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ మహేష్ బి గితేస్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఇంద్రనగర్,భరత్ నగర్ లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం ఇంద్రనగర్, భరత్ నగర్ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి.తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు.రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను మహిళలు ఆడిపాడుతూ గ్రామ వీధుల్లో ఊరేగించారు.చిన్నారుల నుంచి వృద్ధుల వరకు బతుకమ్మ చుట్టూ చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.అనంతరం సద్దుల బతుకమ్మను స్థానిక చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు.ఈ వేడుకల్లో సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న,వార్డు సభ్యులు,గ్రామ మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

రహీంఖాన్‌పేటలో కన్నుల పండువగా సద్దుల బతుకమ్మ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో పదో రోజు సద్దుల బతుకమ్మ సంబరాలను మహిళలు సోమవారం ఘనంగా నిర్వహించారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,ఆటపాటలతో సందడి చేశారు.మండలంలోని 35 గ్రామాల్లో ప్రత్యేకంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి.వెంకట్రావుపల్లెలో ఏడో రోజు సద్దుల బతుకమ్మను మహిళలు జరుపుకోగా,33 గ్రామాల్లో ఆదివారం,రహీంఖాన్‌పేటలో సోమవారం పదో రోజు వేడుకలు కన్నుల పండువగా సాగాయి.మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

సిరిసిల్ల వార్త



బస్వాపూర్ లో ఘనంగా దుర్గామాత పూజలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో దుర్గామాత మండపం వద్ద కుంకుమ పూజలు,చండీ హోమం,అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ హోమం భక్తిశ్రద్ధలతో సాగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గుడాటి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని వంతడుపుల గ్రామ గుడాటి రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడిగా సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,కార్యదర్శిగా అన్నాడి నవీన్ రెడ్డి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అభివృద్ధికి,సభ్యుల ఐక్యతకు కృషి చేయాలని ఈ సందర్భంగా సభ్యులు ఆకాంక్షించారు.సంఘం బలోపేతానికి నూతన అధ్యక్ష,కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు.

తంగళ్లపల్లిలో ఘనంగా చండీ యాగం.

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండల కేంద్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి సన్నిధిలో డిఎక్స్ గ్రూప్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో చండీ యాగం ఘనంగా నిర్వహించారు .ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు సభ్యులు పేర్కొన్నారు. యాగం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంగళ్లపల్లి ఎస్ఐ అశోక్ హాజరయ్యారు. డిఎక్స్ యూత్ సభ్యులు అమ్మవారి కండువా కప్పి ఎస్ఐ ని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో డిఎక్స్ యూత్ సభ్యులు, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన
జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 16





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవో లు మధు సూదన్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలల హక్కుల ప్రజా వేదిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు 34 రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ప్రధానం హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్నట్టు విద్యార్థులు దాగి ఉన్న సృజలాత్మ శక్తిని వెలికి తీసేందుకు రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారువిద్యార్థులు దరఖాస్తు చేసే వివిధ రంగాలు. ..దేశభక్తి పాటలు. భరతనాట్యం. గిటార్. కీబోర్డు ప్లేయింగ్. ఫ్లూటు. పర్వతా హోరన. యోగా. చిత్రలేఖనం. కార్టూన్స్. కవిత్వం జానపద నృత్యం. జానపద పాటలు. మిమిక్రీ .మ్యాజిక్. సైకిలింగ్. వాలీబాల్. కబడ్డీ. కోకో బ్యాట్మెంటన్. చెస్. ఫుట్బాల్. రన్నింగ్. జాతీయ సమైక్యత శిబిరం.. కరాటే. కూచిపూడి. కోలాటం. తబలా. బతుకమ్మ. స్విమ్మింగ్. బాస్కెట్బాల్. స్కిటింగ్. .టెన్నిస్ . అర్చరి .ఈ రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా మా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు దరఖాస్తు చివరి తేదీ 5.11.2026 రోజు వరకు సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించబడును కావున నైపుణ్యం గల విద్యార్థులు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు ప్రెస్ క్లిప్పింగ్ పాటు బయోడేటా దరఖాస్తు దారిని ఫోటో జత చేసి వారి దరఖాస్తును పోస్ట్ ద్వారా స్వీకరించబడును ఈ అడ్రస్ కు వలస సుభాష్ చంద్ర బోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక ఇంటి నెంబర్ 292 గ్రామము. కూరెల్ల. మండలం కోహెడ. జిల్లా సిద్దిపేట .పిన్ నెంబర్ 505473 పంపించగలరు ప్రతిభగల విద్యార్థులను కోరుతున్నారు

శ్రీ దుర్గాదేవి అమ్మవారి సన్నిధిలో ప్యాక్స్ డైరెక్టర్‌ను సత్కరించిన గ్రామస్తులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామంలో సోమవారం రోజున శ్రీ దుర్గాదేవి అమ్మవారి సన్నిధిలో నామినేటెడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్‌గా స్థానిక శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ ప్రకటించిన సందర్భంగా,గ్రామ మిత్రబృందం,దుర్గ సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి దివ్య సన్నిధిలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బేతి మహిపాల్ రెడ్డి,బోడుగం మల్లారెడ్డి,తోట మహేష్,అరె రాకేష్,వంగ మధుకర్ రెడ్డి,వడిగేలా వెంకటేష్, అరవింద్, మహిపాల్, సన్నీ,ఆలయ పూజారి మురళి పంతులుతో పాటు దుర్గ సేవ సమితి సభ్యులు,గ్రామానికి చెందిన పలువురు రైతులు నామినేట్ అయిన ప్యాక్స్ డైరెక్టర్‌ను దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.తనను ప్యాక్స్ డైరెక్టర్‌గా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,అమ్మవారి సన్నిధిలో తనను అత్యంత ఆత్మీయంగా సన్మానించిన మిత్రులకు,దుర్గ సేవ సమితి సభ్యులకు,గ్రామ రైతులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి,ముఖ్యంగా రైతాంగ సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, యువకులు,దుర్గ సేవ సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తన స్వగ్రామమైన మంగేళ గ్రామంలో దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాభవాని అమ్మవారిని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నారపాక అశోక్ తన భార్య దివ్య అశోక్, కుమార్తె అద్వైత నారపాకతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, గ్రామం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని మనసారా ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అమ్మవారి శరన్నవరాత్రి వేడుకలు మరియు పూజా కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని నారపాక అశోక్ పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ప్రజల మధ్య భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవాని సేవా సమితి సభ్యులు, అమ్మవారి దీక్షా పరులు, మరియు గ్రామ పెద్దలు, తదితర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



జగిత్యాల వార్త



విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు.

.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్ముడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పూజా కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డిఎస్పీ లు పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఇన్స్పెక్టర్లు వేణు, ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్, శ్రీనివాస్, శ్రీధర్, ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలను అందించాలి

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

తెలిపిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దృఢ మైన సంకల్పం, పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సిద్ధిస్తుందనే స్ఫూర్తిని ఈ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, చేపట్టిన ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సానుకూలత, విజయాలను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరినారు.

వెల్దుర్తి,పోరండ్ల గ్రామాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి, పోరండ్ల గ్రామాలలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి మండపాలను మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం రోజున దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని,గ్రామాలు సర్వాభీష్టాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

ఆయుధ, జమ్మి, వాహన పూజల్లో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ , జమ్మి , వాహన పూజా కార్యక్రమాల్లో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షి చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ రిజర్వు ఇన్స్పెక్టర్లు



జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండాపూర్ మున్నూరు కాపు కమిటీ ఎన్నిక

చిగురుమామిడి, ప్రభాత వార్త



:చిగురుమామిడి మండలం కొండాపూర్ మున్నూరు కాపు సంఘ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఇందులో గ్రామ అధ్యక్షుడిగా కొత్త తిరుపతి, ఉపాధ్యక్షుడిగా గాజుతిరుపతి, గౌరవ అధ్యక్షులుగా గాజుల నారాయణ, కార్యదర్శిగా పెద్దపల్లి సుధాకర్, పెద్దపల్లి రవీందర్, జొన్న గడ్డల మహేందర్, జొన్న గడ్డల రమేష్, జొన్న గడ్డల రవీందర్, జొన్న గడ్డల సుధాకర్,జొన్నగడ్డల రామస్వామి, జొన్న గడ్డల శ్రీనివాస్, జొన్న గడ్డల రవీందర్(చిన్న)తో బాటు కార్యవర్గ సభ్యులు గాజుల యాదగిరి, గాజుల రామచంద్రం, గాజుల చిన్న మంకయ్య, పెద్దపల్లి సుధీర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్ నగర్ లో ఘనంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు

కరీంనగర్, ప్రభాతవార్త :

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆశోక్ నగర్ లో శ్రీదేవి నవరాత్రి వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ వేడుకల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి నిర్వహించిన పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలివింది. భక్తుల కోలాహలాలు, మంగళవాయిద్యాల నడుమ సాగిన ఈ సేవలో భక్తులు భక్తిభావంతో పాల్గొన్నారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారు సర్వాభూషణ భూషితయై భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు.ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమా వెంకటరమణ దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరూ ఆ శ్రీదేవి కృపతో సుఖసంతోష్ణ వాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి చారు.ఉత్సవ కమిటీ సభ్యులు భక్తుల సహకారంతో ఈ వేడుకలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి.

రేవంత్ పాలనలో జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ హేయమైన చర్య: డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

జేర్నలిస్టుల ఫిర్యాదుపై ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు? సిట్ లేదా సిఐడి ద్వారా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

బాధిత జర్నలిస్టులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పోలీసులే గుండాలుగా ప్రవర్తిస్తూ నేరాలకు పాల్పడుతున్నారని, చేయని నేరానికి జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసిస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న బాధిత జర్నలిస్టులను సోమవారం ఆయన పరామర్శించి, సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భూ తగాదాల్లో పోలీసులు తలదూర్చిన విషయమై కథనాలు ప్రచురించినందుకే ఖిఎక్ ధమ్‌ఖి న్యూస్ రిపోర్టర్లపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. గంభీరావుపేట ఎస్ఐ ఇద్దరు జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. జర్నలిస్టుల చేతులు విరిగి, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయని, బయటకు కనపడకుండా విపరీతంగా కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు."సామాన్యులకు ఒక న్యాయం.. రాజకీయ నాయకులకు ఒక న్యాయమా?"బాధిత జర్నలిస్టులు కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం దారుణమని దుయ్యబట్టారు. ఏ నేరం చేయకపోయినా అర్ధరాత్రి ఇళ్ల తలుపులు పగలగొట్టి అరెస్ట్‌లు చేసే పోలీసులు, తీవ్రంగా గాయపడి జర్నలిస్టులు కేసు పెడితే



ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. "ఇదేనా రేవంత్ రెడ్డి చెప్తున్న ప్రజా పాల?" అని నిలదీశారు.సుప్రీంకోర్టు ఖిడి.కె. బసుఖి తీర్పు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ పోలీసులు వాటిని ఉల్లంఘిస్తూ కర్కశంగా ప్రవర్తించారని తెలిపారు. రోజూ రివ్యూలు నిర్వహించే డిజిపి సి.వి. ఆనంద్ ఈ తీవ్రమైన విషయంపై ఎందుకు స్పందించడం లేదని సూటిగా ప్రశ్నించారు.డిమాండ్లు:జర్నలిస్టులపై దాడికి పాల్పడిన ఎస్ఐ ఎవరి ఆదేశాలతో పనిచేశారో సమగ్ర విచారణ జరిపించాలి.ఈ ఘటనపై పారదర్శకంగా విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేయాలి లేదా కేసును సిఐడి కి అప్పగించాలి.బాధిత జర్నలిస్టులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఇప్పటికే రేవంత్ పాలనలో కర్ల రాజేష్‌ను పోలీసులు పొట్టనబెట్టుకున్నారని, ఇప్పుడు మరో దళిత జర్నలిస్టుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంకటి శేఖర్, ఊరుమల్ల విశ్వం, మేకల రవీందర్, మొలుమ్మూరి చంద్రశేఖర్, దొబ్బెల ప్రేమ్, సంజీవ్, కల్లేపల్లి అరవింద్, మనోజ్, కిరణ్, వెంకటేష్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో వైభవంగా సద్దుల బతుకమ్మ



కొత్తపల్లి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త)

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని కొత్తపల్లి లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆడపడుచులు తిరక్క పూలతో రంగురంగుల అందమైన బతుకమ్మలు పేర్చి గౌరమ్మను పూజించి సాంప్రదాయ బతుకమ్మ పాటలతో ఆడి పాడి మురిసిపోయారు. సాధారణంగా తొమ్మిదవ రోజు జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలు కొత్తపల్లిలో ఇందుకు భిన్నంగా పదవరోజు సద్దుల బతుకమ్మ ఆడుకునే సాంప్రదాయం ఉన్నందున 10వ రోజు కొత్తపల్లిలో బతుకమ్మ వేడుక వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్ వ్ బతుకమ్మ వేడుకల నిర్వహణ కొరకు తగిన విధంగా ప్రత్యేకమైన సదుపాయాలు ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ కవిత చంద్రశేఖర్ స్థానిక మహిళలతో బతుకమ్మ వేడుకలలో పాల్గొని ఉత్సాహపరిచారు

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీని పూర్తి చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలో రైతులకు సంబంధించి నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి, చిగురుమామిడి మండల ప్రత్యేక అధికారి చత్రు నాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, రైతులు స్వయంగా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, రైతులకు అందించే ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ ఐడీ ఎంతో ముఖ్యమని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి టీ ప్పున్న చందర్



మాట్లాడుతూ రైతులు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో చిగురుమామిడి పాక్స్ చైర్మన్ చిటుమల్ల రవీందర్, ఏఈవో శ్రీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంచొద్దు.

కరీంనగర్,కలెక్టర్ చిత్రా మిశ్రా

.కరీంనగర్, ప్రభాతవార్త



:ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి.అధికారులతో కలిసి ప్రజల నుంచి 44 అర్జీలు స్వీకరించారు. అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 19 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సోమవారం కల్లా శాఖల లాగిన్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.వచ్చే సోమవారం నుంచి మొదటి గంటలో పెండింగ్ దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలిస్తానని.. ఈ లోగా అధికారులు లాగిన్ లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్లు కాళీ చరణ్, మాధవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాహిత్య రంగంలో కృషికి జాతీయస్థాయి విజయదశమి పురస్కారం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

సాహిత్య రంగంలో చేసిన విశేష కృషికి గాను కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మలిశెట్టి కుమార్ జాతీయ స్థాయి ఖి2026 విజయదశమి పురస్కారానికి కి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభ (సంగీత నాట్య కళావేదిక)లో జరిగిన శ్రీ గీత మేశ్వర సాహితీ కళాసేవ సంస్థ 6వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయనను ఈ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సంస్థ అధ్యక్షులు దూడపాక శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ



కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మలిశెట్టి కుమార్‌కు స్వర్ణకంకణం ధరింపజేశారు. అనంతరం శాలువా కప్పి, పురస్కార పత్రం, జ్ఞాపిక (మెమెంటో) అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సాహితీ రంగానికి అందించిన సేవలను, చేసిన విశేష కృషిని నిర్వాహకులు కొనియాడారు.

అప్పుల వివాదం... యువకుడిపై కత్తితో దాడి

ఐదుగురు నిందితుల అరెస్ట్.... రిమాండ్‌కు తరలింపు

48 గంటల్లోనే కేసు ఛేదించినపోలీసులకుస్థానికుల అభినందనలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగివ్వాలని అడిగినందుకు ఓ యువకుడి పై కత్తితో దాడి చేసిన ఘటనలో ఐదుగురు నిందితులను జమ్మికుంట పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి బటన్ కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం... వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన ఎట్టపు మహేష్ (34) ఏడేళ్లుగా జమ్మికుంట బస్టాండ్ సమీపంలో ఖిరిషి మొబైల్ షాప్‌ఖి నిర్వహిస్తున్నాడు. ఐదేళ్ల క్రితం తన స్వగ్రామానికే చెందిన చిన్నాల రమేష్ వద్ద మహేష్ రూ. 5 లక్షలు వడ్డీకి అప్పుగా తీసుకున్నాడు. డబ్బులు తిరిగి చెల్లించాలని రమేష్ పలుమార్లు అడిగినా మహేష్ పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఈనెల 17వ తేదీ సాయంత్రం మొబైల్ షాప్ వద్ద అప్పు విషయమై ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన రమేష్ తమ్ముడు చిన్నాల అనిల్‌పై ఎట్టపు మహేష్, అతడి బావమరిది మాకోటి శ్రీకాంత్ (28), కోరపల్లి సాయి (22), పల్లవేన రాజు (21), నరెంగుల మహేష్ (19) మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ క్రమంలో బటన్ కత్తితో అనిల్ మెడపై బలమైన గాయం చేశారు. 48 గంటల్లోనే పట్టివేత...ఈ దాడి ఘటనపై



కేసు నమోదు చేసిన పోలీసులు.. సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్, ఎస్ఐ జె. రవి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. కేవలం 48 గంటల్లోనే ప్రధాన నిందితుడు ఎట్టపు మహేష్‌తో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దాడికి ఉపయోగించిన బటన్ కత్తిని స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ... చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కత్తితో దాడికి పాల్పడిన ఈ ఐదుగురు నిందితులపై రౌడీ షీట్ నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, పక్కా వ్యూహంతో కేవలం 48 గంటల్లోనే కేసును ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్ సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందించారు.

జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన సాయి రుత్విక్‌కు ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త

:జార్ఖండ్‌లో జరగనున్న అండర్ 17 జాతీయ బాలుర హాకీ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన హుజురాబాద్ టెట్రా హెడ్రాన్ మోడల్ స్కూల్ విద్యార్థి పోచంపల్లి సాయి రుత్విక్‌ను బిసి జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక జేఏస్ఎస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల గద్వాలలో జరిగిన 70వ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికైన సాయి రుత్విక్‌ను బిసి జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న ఆధ్వర్యంలో సత్కరించారు.ఈ సందర్భంగా చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ... పోతిరెడ్డిపేట ముద్దుబిడ్డ సాయి రుత్విక్ జాతీయ స్థాయికి ఎంపికవడం గర్వకారణమన్నారు. ఇదే గ్రామానికి చెందిన బిసి బిడ్డ, ఐపిఎస్ అధికారి చింతా కుమార్‌ను ఆదర్శంగా తీసుకుని సాయి రుత్విక్ క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. సాయికి ఎంతో ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు పోచంపల్లి శ్రీనివాస్, స్వర్ణలతలను ఆయన ప్రత్యేకంగా



అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉపాధ్యక్షులు మావునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, మాజీ సర్పంచ్ బింగి కర్ణాకర్, నాయకులు మంచికట్ల విజయ్ కుమార్, పేరాల నాగన్న, పసుల స్వామి, శనిగరం భాస్కర్, కందికొండ మొగిలి, బింగి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

దొరికిన వాలెట్ ను పోలీసులకు అందజేసిన యువకులు

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన పొనగంటి సంపత్ అనే వ్యక్తి తన వాలెట్ ను జమ్మికుంట పట్టణంలోని ప్లై ఓవర్ పై పోగొట్టుకున్నాడు. మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన నాగులపల్లి అజయ్,అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన యామ సంతోష్ అనువారు కలిసి శాయంపేట గ్రామం నుంచి జమ్మికుంట వస్తుండగా ప్లై ఓవర్ బ్రిడ్జి వద్ద వారికి బ్రౌన్ కలర్ వాలెట్ దొరికింది. ఆ వాలెట్ ను వారు పోలీస్ స్టేషన్లో అప్పగించారు. పోలీసులు వాలెట్ ను చెక్ చేయగా అందులో రూ 1900, క్రెడిట్ కార్డ్స్ డెబిట్ కార్డ్స్ ఉన్నాయి. ఏటీఎం కార్డ్స్ లో వివరాలను చూడగా



అట్టి వాలెట్ నాగంపేట గ్రామానికి చెందిన పొనగంటి సంపత్ అనే వ్యక్తిది అని తెలిసింది.వాలెట్ ను పోలీస్ స్టేషన్లో అప్పగించిన వారిని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ అభినందించారు.

హైస్కూల్ మైదానంలో దసరా ఏర్పాట్ల పరిశీలన

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక హైస్కూల్ మైదానంలో దసరా పండుగ వేడుకల కోసం జరుగుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పండుగ సంబరాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని వసతులు కల్పించాలని, భద్రతా పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్‌తో పాటు మున్సిపల్



కమిషనర్ కిషన్, టౌన్ సిఐ కరుణాకర్, పలువురు వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి

సైదాపూర్,అక్టోబర్19(ప్రభాతవార్త)



:మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 6 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో భూక్య యాదగిరి తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ తో పాటు 12 మంది అధికారులు హాజరయ్యారు.6 దరఖాస్తులు వచ్చాయి వివరాలు తహసీల్దార్ కు 01,హౌసింగ్ 02,ఎంపీవో 2,ఆర్టీసీ హుజురాబాద్.1 దరఖాస్తులు వచ్చినవి.ఇట్టి దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారం కొరకు పంపించడమైనదని ఎంపీడీఓ భూక్య యాదగిరి వివరించారు.

యువకునిపై దాడి చేసిన ఐదుగురిపై కేసు నమోదు.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము బేతిగల్ గ్రామములో ఆదివారం బతుకమ్మ వేడుకల సందర్భంగా యువకుడిపై దాడి చేసిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే బేతిగల్ గ్రామానికి చెందిన చిలువేరు విజయ్ బతుకమ్మ రోజు వేడుక జరిగే ప్రదేశానికి వెళ్లి లైటింగ్ సరిగా లేదని,బతుకమ్మ లు ఆడుతున్నారని తన స్నేహితుడితో విచారించాడు. విజయ్ ఇంటికి వెళ్లి తన ఇంటి వద్ద గల రోడ్డుపైకి వస్తుండగా అదేగ్రామానికి చెందిన నారాయణపురం మల్లేష్,సాత్విక్ ,రమేష్, నిరంజన్, సతీష్ లు మార్గమధ్యంలో అడ్డగించి,అసభ్య పదజాలంతో దూషిస్తూ విచక్షణ రహితంగా దాడిచేసినందున,బాధితుని ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

జమ్మికుంటలో భారీ అగ్నిప్రమాదం.వెండి సామాగ్రి దగ్ధం.



జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని విజయలక్షి ్మ జువెల్లరీ వర్క్స్ షోరూమ్‌లో సోమవారం ఆకస్మిక అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో షోరూమ్‌లోని విలువైన వెండి వస్తువులు, ఫర్నిచర్ కాలి బూడిదయ్యాయి.పట్టణానికి చెందిన కాసుల మహేష్, కాసుల కిరణ్ కుమార్‌లు నిర్వహిస్తున్న విజయలక్షి ్మ జువెల్లరీ వర్క్స్ షోరూమ్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. మంటల తీవ్రతకు షోరూమ్ లోపలి భాగం తీవ్రంగా దెబ్బతిన్నది. స్థానికుల సమాచారం మేరకు.. ఈ ప్రమాదంలో సుమారు రూ. 3 లక్షల విలువైన 2 కిలోల వెండి వస్తువులు దగ్ధమయ్యాయి. షోరూమ్‌లోని కౌంటర్ టేబుళ్లు, ఇతర టేబుళ్లు, ఖాతా పుస్తకాలు, లెటర్ ప్యాడ్‌లు మంటల్లో కాలిపోవడంతో ఫర్నిచర్ పరంగా సుమారు రూ. 3.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు, మొత్తం ఆస్తి నష్టం కచ్చితంగా ఎంత జరిగిందనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఊహించని ఈ ప్రమాదంతో షోరూమ్ నిర్వాహకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్లకు చైర్మన్ బుర్రా వెంకటేశం ఆదేశాలు





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పరీక్షల భద్రత, సిబ్బంది నియామకం, అభ్యర్థుల తనిఖీలు, సాంకేతిక ఏర్పాట్లు, విద్యుత్ సరఫరాపై పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ అనలిస్ట్ గ్రేడ్2 పోస్టుకు అక్టోబర్ 24, 2026న, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టుకు అక్టోబర్ 26, 2026న పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాదిన్నర విరామం తర్వాత ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు మళ్లీ ప్రాధాన్యత సంతరించుకున్నాయని, ఇకపై వరుసగా పరీక్షలు జరగనున్నందున అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రశ్నపత్రాల లీకేజీకి అవకాశం లేకుండా పరీక్షకు కొద్ది గంటల ముందే వాటిని సిద్ధం చేసే విధానం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షల్లో సాంకేతిక భద్రతా చర్యలు చేపట్టామని, నిర్దేశిత ప్రాంతం నుంచి 50 మీటర్ల పరిధి దాటితే ప్రశ్నపత్రం ఖాళీగా మారేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించాలని, వారికి కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందోబస్తు, తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని, చీఫ్ సూపరిం టెండెంట్‌కు మినహా ఇతర సిబ్బంది సెల్‌ఫోన్లు తీసుకురాకూడదని స్పష్టం చేశారు. కేంద్రాల్లో ఇంటర్నెట్ అందుబాటులో ఉండకూడదని, నిరంతర విద్యుత్ సరఫరా, కంప్యూటర్ల పనితీరు, తాగునీరు, వైద్య సదుపాయాలు నిర్ధారించాలని సూచించారు. పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు గంట ముందుగా చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. మహిళా అభ్యర్థుల తనిఖీలకు మహిళా పోలీసులను నియమించాలని, బయోమెట్రిక్ హాజరును అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో ముఖ గుర్తింపు విధానాన్ని వినియోగిస్తామని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద ధర్నాలు, ర్యాలీలు, రాజకీయ సభలకు అనుమతివ్వకూడదని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ రాంరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, ఈ సెక్షన్ పర్యవేక్షకుడు విజయ్, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల

పరిష్కారంలో జాప్యం వద్దు

కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ ఆదేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణికి వచ్చే అర్జీలను పరిశీలించి, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ చాంద్ బీ తన వృద్ధాప్యంలో కుమారులు, కుమార్తె బాగోగులు చూడటం లేదని ఫిర్యాదు చేయగా, సంక్షేమ శాఖ ఎఫ్ఆర్వో అధికారికి పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

రామగుండం మండలం గోదావరిఖని జీఎం కాలనీకి చెందిన కొమ్మ చందు యాదవ్, కోర్టు కేసులో ఉన్న ఇంటి నంబర్ 71166/1 పక్కన ఖాళీ స్థలాన్ని జంగిలి రాజిరెడ్డి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఫిర్యాదు చేయగా, రామగుండం తహసీల్దార్‌కు పంపించారు. జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన కుంటూరి రాజయ్య, తన 2 ఎకరాల 20 గుంటల పత్తి పంటపై ఎస్‌కే రెడ్డి కంపెనీ బయో పెస్టిసైడ్ పిచికారీ చేసిన అనంతరం పంట దెబ్బతిన్నదని, విచారణ జరిపించి నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ అర్జీని జిల్లా వ్యవసాయ అధికారికి పంపించి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ పవన్ కుమార్, ఈ సెక్షన్ పర్యవేక్షకుడు విజయ్, సి సెక్షన్ పర్యవేక్షకుడు కోటేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త: పోలీసు అధికారుల వద్దకు వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను స్వీకరించి, వారి ఇబ్బందులను ఆడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు ప్రజలు సీపీ కార్యాలయాన్ని ఎప్పుడైనా సంప్రదించవచ్చని, అవసరమైన వారికి పోలీస్ శాఖ అండగా నిలుస్తుందని తెలిపారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రతి ఫిర్యాదును చట్టానికి అనుగుణంగా పారదర్శకంగా పరిశీలించి, పరిష్కారంలో జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారుల సమస్యల విషయంలో సున్నితంగా స్పందిస్తూ మానవీయంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే పోలీస్ శాఖ బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ పరిపాలన కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించాలి

ప్రజా వేదిక చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :జాతీయ ఆరోగ్య మిషన్ కింద పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, భీమా సౌకర్యం, జీతాల పెంపు, మెటర్నరీ సెలవులు లాంటి ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం ఎందుకు సానుకూలంగా స్పందించడం లేదని ప్రశ్నించారు. 10 సంవత్సరాలుగా ఎలాంటి వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా, పి.ఆర్.సి వర్తింపజేయకుండా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని అభిప్రాయపడినారు. హర్యానా, హిమాచల్ ప్రదేశ్ లాంటి ఎనిమిది రాష్ట్రాలలో రెగ్యులరైజేషన్ చేసిన విధంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వారి సర్వీసెస్ ని క్రమబద్ధీకరించాలి.

పెద్దపల్లి వార్త



సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ విజేతగా చింతల సింగం జట్టు..

ఎలిగేడు ఈగల్స్‌కు ద్వితీయ బహుమతి..

విజేతలకు ప్రైజ్‌మనీ, ట్రోఫీలు అందజేసిన ప్రభుత్వ విప్ విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత పది రోజులుగా ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) సీజన్-2 క్రికెట్ పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ పోటీల్లో చింతల సింగం జట్టు విజేతగా నిలవగా, ఎలిగేడు ఈగల్స్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.పోటీల ముగింపు కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతగా నిలిచిన చింతల సింగం జట్టుకు ప్రథమ బహుమతిగా ప్రైజ్‌మనీతోపాటు ట్రోఫీని అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన ఎలిగేడు ఈగల్స్ జట్టుకు ప్రైజ్‌మనీ, ట్రోఫీని అందించి అభినందించారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరచాలని సూచించారు. స్థానికంగా క్రికెట్ పోటీలను నిర్వహించడం ద్వారా యువ క్రీడాకారుల్లోని ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్తాల రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, క్రీడాకారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కుంకుమ పూజ, చండీ హోమం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం హరిపురం గ్రామంలోని గాంధీనగర్‌లో దుర్గామాత సన్నిధిలో గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజ, చండీ హోమం, అన్నదాన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ గంట అక్షిత రాములు యాదవ్ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భవాని మాలధారులు పర్వతాలు, రాజ్ కుమార్, ఐలేశం, మహేష్, కుమారస్వామి, విజేందర్, ఆసారి మహేందర్, పాల్గొన్నారు.



పెద్దపల్లిలో దుర్గాదేవి మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలను మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. తెనుగువాడ, చీకురాయి, సుభాష్ నగర్, జెండా చౌరస్తా, తిలక్ నగర్, బాలాజీ నగర్, హనుమం తునిపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాల వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ప్రతి అమ్మవారి మండపం వద్ద నిర్వాహకులు గుజ్జుల రామకృష్ణారెడ్డికి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జంగ చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, పర్స సమ్మయ్య, మోటం నరసింగం, వెల్లంపల్లి శ్రీనివాసరావు, మోర మనోహర్, శ్రీనివాస్ గౌడ్, సందీప్‌తో పాటు సుమారు 30 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రశాంత వాతావరణంలో
దసరా వేడుకలు నిర్వహించుకోవాలి

మల్యాల సిఐ రాజ్ కుమార్



మల్యాల,ప్రభాతవార్త: దసరా పండగ వేడుకలను పోలీస్ సర్కిల్ పరిధిలో మల్యాల, కోడిమ్యాల, పెగడపల్లి మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని మల్యాల సీఐ మాదాసు రాజ్ కుమార్ కోరారు, గ్రామాలలో విజయ దశమి పురస్కరించుకొని సాంప్రదాయ ప్రకారం జరిపే శమీ ,జమ్మి పూజలను ఎటువంటి అల్లర్లు లేకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు, వేడుకల సందర్భంగా అలజడులు సృష్టించే ప్రత్యేకంగా ఉంటుందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్పించకుండా సామరస్యంగా దసరా పండుగ వేడుకలు విజయవంతంగా జరుపుకోవాలని కోరారు, అంతేకాకుండా సర్కిల్ పరిధిలో దసరా వేడుకలకు ప్రత్యేకించి పోలీసులు పెట్రోలింగ్ బలగాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా సీఐ రాజకుమార్ తెలిపారు,

భూపాలపల్లి ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు, నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికీ స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకున్నారు. ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు.

మానవాళికి " అమ్మోరు " ఇచ్చిన వరం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్

యుప్ టివి అధినేత ఉదయానందన్ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: ఆధునిక సమాజంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతున్న ఈ తరుణంలో కలియుగంలోని ఈ మానవళికి " అమ్మోరు " ఆది పరశక్తి ఆ దుర్గామాత ఇచ్చిన వరమే ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్), నేటి యువతరం అందులో ముఖ్యంగా యువతి, యువకులు దానిని పునికి పుచ్చుకోవాలని, మంచి మార్గంలోనే దానిని వాడుకోని ముందుకు సాగిపోయి ఉపాధీ కల్పన అందులోనే పొందాలని యుప్ టివి అధినేత పాడి ఉదయానందన్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతో పాటు పలు ప్రాంతాలలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన అమ్మోరు పీఠాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయానందన్ రెడ్డి మాట్లాడుతూ... యుఎస్ఏ లో కొన్ని టివి సంస్థలను 25 సంవత్సరాలకు పూర్వమే నెలకొల్పి దేశ, విదేశాలలో నెలకొల్పారని అన్నారు. గత 10 సంవత్సరాల క్రితమే చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆ ట్రస్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంతో పాటు ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో నిరుపేదలు అయినా విద్యార్థిని, విద్యార్థులకు కేజీ నుండి పిజీ వరకు ఇంకా ఇతర ఉన్నతమైన వృత్తిపరమైన ప్రొఫెషనల్ చదువు కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు వారికి అందించి చేయూతనివ్వడం జరిగిందని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం మేరకు హుజూరాబాద్ నియోజకవర్గంలోని విద్యావంతుల కోసం హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలలో ఏఐ విద్యను అభ్యసించుటకు ఉచితంగా విద్యా సెంటర్లను కొద్దిరోజుల్లో ప్రారంభించబోతున్నట్లు ఉదయానందన్ రెడ్డి వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అటు వ్యవసాయ రంగంలో గాని ఇటు శాస్త్ర, సాంకేతిక రంగాలలో గాని చివరికి రాజకీయ రంగంలో గాని మార్పులు అవసరం అని, మారుతున్న కాలానికి మనమే మారాలని ఉదయానందన్ రెడ్డి పిలుపునిచ్చారు. సృష్టిలో భగవంతుని ఆశీస్సులు లేనివే ఏది ముందుకు సాగడం లేదని, దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, శ్రీమన్నారాయణ బ్రహ్మోత్సవాల సందర్భంగా తన వంతుగా యుప్ టివి ఆధ్వర్యంలో తోచినంతగా ఆర్థిక సహాయం అన్ని మండపాలకు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్, ప్రముఖ ప్రఖ్యాత పండితుడు కపర్తి శర్మ, సముద్రాల కిషోరాచార్యులు, సముద్రాల హర్షవర్ధనచార్యులుతో పాటు నిర్వాహకులు మాధవ రావు, విజయేందర్ రెడ్డి, సంపత్ రావు, దూలం అంజయ్య, పలువురు మాలలు ధరించిన భవాణి స్వాములు పాల్గొన్నారు.





మహిషాసుర
మర్ధినిగా భద్రకాళి అమ్మవారు

మహిషాసుర మర్దిని అవతారం చూడటానికి పోటెత్తిన భక్తులు

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీశరన్న వరాత్రులు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 0400 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసు రమర్దిని గా అలంకరించి పూజానాధలు నిర్వహించారు. వరాహ పురాణాన్ని అనుసరించి సిద్ధిధాత్రి దుర్గాక్రమంలో బోధాయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోనూ అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం వసంతోత్సవం చతురస్రసేవ, సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రేపు ఉదయం నవరాత్ర మహోత్సవముల పూర్ణాహుతి నిర్వహించబడుతుంది. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా గోవా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విశ్వజిత్ రాణే మరియు దేవ్యా రాణె, ఎం. ఎల్.ఏ గోవా, ఐశ్వర్య రాణే, అరుంధతి రాణె మరియు కరీంనగర్ వాస్తవ్యులు యాదా సత్యదీప్‌ప్రవళిక దంపతులు, యాదా రూహి తదితరు లున్నారు. సోమవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయి తదితరు లున్నారు. పూజానంతరం ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు మహదాశీ ర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు కమటం వేణుగోపాల్, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, చిదర అంజనీదేవి, కల్లూరి పవన్ కుమార్, కారెంగుల సురేష్ బాబు, మాడిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



ద్విచక్ర వాహనదారులకు గాయాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త మండలం లోని పందిళ్ల గ్రామంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయపడిన ఇద్దరు యువకులను ఎస్సై గట్ల సుధాకర్ తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం రాత్రి పందిళ్ల గ్రామంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైన ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ గుర్తించి వెంటనే స్పందించారు. క్షతగాత్రుల పరిస్థితిని గమనించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా వారిని తన సొంత వాహనంలో కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. ఆపదలో ఉన్న క్షతగాత్రులను రక్షించి పోలీసుల మానవతా కోణాన్ని చాటిన ఎస్సై సుధాకర్ చొరవను స్థానికులు గ్రామస్తులు ప్రత్యేకంగా కొనియాడారు.

సీఈఐఆర్‌తో పోగొట్టుకున్న
ఫోన్‌ను తిరిగి పొందవచ్చు

పెద్దపల్లి ఎస్ఐ మధుకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త: మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా, దొంగిలించబడినా ప్రజలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పెద్దపల్లి ఎస్ఐ మధుకర్ సూచించారు. ఐఎంఈఐ నంబర్, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ సాంకేతికతతో ఫోన్‌ను గుర్తించి తిరిగి పొందవచ్చని తెలిపారు. ఇటీవల రాజేందర్ అనే ఓ వ్యక్తి మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎస్ఐ మధుకర్ ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను ట్రాకింగ్‌లో పెట్టారు. కొత్త సిమ్ యాక్టివేట్ అయిన తర్వాత లభించిన టవర్ లొకేషన్, ఐఎంఈఐ ట్రేసింగ్ ఆధారంగా కేవలం 5 రోజుల్లోనే ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం రాజేందర్‌కు మొబైల్‌ను అందజేశారు. ఫోన్‌ను తిరిగి పొందడంలో సహకరించిన ఎస్ఐ మధుకర్‌తో పాటు సాంకేతిక, పోలీస్ సిబ్బందికి రాజేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఈ సాంకేతిక సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఎస్ఐ కోరారు.



భాజపా ఎడ్లబండ్ల ప్రదర్శన

సంప్రదాయానికి రాజకీయ సందేశం జోడించిన నాయకులు

అడుగడుగునా ప్రజల ఘన స్వాగతం

ర్యాలీలో పాల్గొన్న ప్రతాప రామకృష్ణ

వేములవాడ ప్రభాతవార్త

దసరా పర్వదినానికి ఒకరోజు ముందే వేములవాడ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దసరా పండగ సందడి మధ్య కాషాయ దుస్తులు ధరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎడ్లబండ్లపై తరలిరావడంతో పట్టణంలో పండగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రతి ఏడాది నిర్వహిస్తున్న ఈ ఎడ్లబండ్ల ప్రదర్శనకు ఈసారి కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఈ ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. కోరుట్ల బస్టాండ్ నుంచి ప్రారంభమైన ఎడ్లబండ్ల ర్యాలీ మహాలక్షి ్మ ఆలయం సమీపంలోని జంబి గద్దె వరకు కొనసాగింది. సుమారు 20 ఎడ్లబండ్లు ప్రదర్శనలో పాల్గొనగా, ఆయా బండ్లపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాషాయ వస్త్రాలు ధరించి సందడి చేశారు.రహదారులపై పండగ శోఎడ్లబండ్ల ప్రదర్శన పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగుతుండగా ప్రజలు పెద్ద సంఖ్యలో ఆసక్తిగా తిలకించారు. సంప్రదాయ ఎడ్లబండ్లు, కాషాయ జెండాలు, నినాదాలతో ర్యాలీ సాగడంతో మార్గమంతా పండగ వాతావరణం నెలకొంది. పలుచోట్ల ప్రజలు ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. యువత, చిన్నారులు, మహిళలు



సైతం ఎడ్లబండ్ల ప్రదర్శనను ఆసక్తిగా వీక్షి ంచారు.వేములవాడలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దసరా రోజున ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈసారి దసరా కు ఒకరోజు ముందే నిర్వహించారు. గ్రామీణ జీవన విధానంలో కీలకమైన ఎడ్లబండ్లను దసరా వేడుకల్లో భాగంగా ప్రదర్శించడం ద్వారా సంప్రదాయాలను కాపాడుతున్నామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. పండగ రోజున నాయకులు, కార్యకర్తలు కాషాయ దుస్తుల్లో ఎడ్లబండ్లపై పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది.సంప్రదాయం.. ఉత్సాహం.. రాజకీయ సందడిఒకవైపు దసరా పండగ సంబరాలు, మరోవైపు బీజేపీ శ్రేణుల ఉత్సాహంతో ఎడ్లబండ్ల ప్రదర్శన సందడిగా సాగింది. ఎడ్లబండ్ల వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ర్యాలీకి మరింత జోష్ తీసుకొచ్చారు. దసరా సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పట్టణ ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేగుల మల్లికార్జున్, కుమ్మరి శంకర్, సంటి అంజిబాబు, సంటి మహేష్, గోపు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

తడగొండలో శ్రీ దుర్గా గణేష్ మండపం వద్ద చండీయాగం వైభవం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ దుర్గా గణేష్ మండపం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చండీయాగం ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ, హోమగుండం వద్ద ప్రత్యేక పూజలు, పుష్పార్చన, కుంకుమార్చనలతో అమ్మవారిని చండీ దేవి అవతారంలో అలంకరించి దివ్య దర్శనం కల్పించారు.ఈ యాగంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు



పంపిణీ చేశారు.గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షి స్తూ యాగం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చందుర్తి మండలంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు

గ్రామాలలో జోరుగా బెల్టు షాపుల నిర్వహణ

చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలంలో మద్యం షాపులు (వైన్స్)లు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. చందుర్తి మండలం లో అధికారికంగా రెండు వైన్స్ లు ఉండగా వీటికి అనుబంధంగా రెండు పర్మిట్ రూములు నడుస్తున్నాయి. వైన్స్ ల టెండర్ సమయంలో పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వగా ఈ పర్మిట్ రూములను వైన్స్ యజమానులు సంవత్సరానికి 6 లక్షల చొప్పున రెండు సంవత్సరాలకు 12 లక్షలకు ఇతరులకు అమ్మారు. దీంతో పర్మిట్ రూం యజమానులు పర్మిట్ రూములో సిట్టింగులు ఏర్పాటు చేసి మాంసం విక్రయాలు. తినుబండారాలు విక్రయిస్తూ టేబుల్ లను ఏర్పాటు చేసి దాబాలను తలపిస్తున్నారు. వైన్స్. పర్మిట్ రూములపై నిఘా ఉండవలసిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో పలు అనుమానాలకు తావునిస్తుంది. ఇది ఇలా ఉండగా రెండు వైన్స్ ల పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా సుమారు 50 వరకు బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతుంది. ఒక్కొక్క బెల్ట్ షాపు నుండి నెలకు 1500 చొప్పున వసూలు చేసి అధికారులకు ఇస్తున్నట్లు తెలుస్తుంది. గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపుల నిర్వాహన కొనసాగడంతో సాయంత్రం పూట ఘర్షణలకు. వివాదాలకు తావు నిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్స్ షాపుల నుండి బెల్ట్ షాపులకు మద్యం విక్రయించడం నేరం. అయినప్పటికీ



మామూళ్ల మత్తులో ఈ వ్యవహారం మూడు పువ్వులు.... ఆరు కాయలుగా కొనసాగుతుంది. ప్రతిరోజు వైన్స్ ల నుండి లక్షలాది రూపాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులకు తరులుతున్నప్పటికీ పట్టించుకునే వారే లేకుండా పోయారు. ఇటీవల అనంతపల్లి గ్రామంలో మద్యం అమ్మకాలకు డిమాండ్ పెరగడంతో బెల్ట్ షాపు వేలంపాటకు గ్రామ పెద్దలు ముందుకు రావడంతో విషయం బయటకు రావడంతో బెల్ట్ షాపు వేలంపాటను తాత్కాలికంగా రద్దు చేశారు. మండలంలో నర్సింగాపూర్. తిమ్మాపూర్. ఆశీరెడ్డిపల్లి గ్రామాలలో పెద్ద ఎత్తున బెల్ట్ షాపుల నిర్వహణ జరగడంతో ప్రతిరోజు గొడవలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మద్యం దుకాణాలపై చర్యలు తీసుకొని. బెల్ట్ షాపులను నివారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమైనా వేములవాడ ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

గౌడ సంఘం జెండా రెపరెపలు.. 70వ ఏడాదిలోకి అడుగు!

ఘనంగా జెండా ఆవిష్కరణ.. ఐక్యతకు ప్రతీకగా గౌడ సమాజం

గోవిందరావుపేట, ప్రభాతవార్త:

గౌడ సంఘం ప్రస్థానంలో మరో మైలురాయి ఆవిష్కృతమైంది. 69 ఏళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చల్వాయి గౌడ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు మధ్యల ఆయిల్ మల్లు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు మొనగాని సారయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం ఐక్యతను చాటుతూ, సమాజ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని నాయకులు



ఆకాంక్షి ంచారు. సంఘం ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వత్సవాయి సారయ్య గౌడ్‌తో పాటు కార్మికులు ఆంజనేయులు గౌడ్, రాము గౌడ్, మల్లయ్య గౌడ్, సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి రెండు లక్షల ఇన్సూరెన్స్ అందజేత



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన చేపూరి జ్యోతి (45) అనారోగ్యంతో రెండు నెలల క్రితం మృతి చెందగా బాధిత కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పిఎంజేజె బివై) పథకం కింద రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కులను కేడీసీసీ బ్యాంకు మేనేజర్ అజయ్ కుమార్ జ్యోతి భర్త చేపూరి రాజుకు సోమవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ చేపూరి జ్యోతి చందుర్తి కేడీసీసీ బ్యాంకులో ఖాతాదారునిగా ఉండడంతో పి ఎం జె జె బి వై కింద ఇన్సూరెన్స్ రావడంతో రెండు లక్షల చెక్కును కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. కేడీసీసీ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మహేష్. అరుణ్ సాయి. రాకేష్. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

తడ గొండ లో బతుకమ్మ తెప్ప ప్రారంభం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ తెప్పను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మలు ఆడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చేపూరి వెంకటేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహిషా సుర మర్దిని దేవి అలంకారంలో దుర్గామా భక్తులకు అన్నదానం

చందుర్తి: ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు 9వ రోజు సోమవారం శ్రీ మహిషా సుర మార్థిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. .యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు మ్యాకల రాజు, పందిరి శ్రీనివాస్. తాళ్ల పెల్లి కాశీనాథం. అటుకుల మధుసుధన్.ఆడ గట్ల గంగాధర్. గడ్డం అనిల్, వడ్నాల శ్రీనివాస్. శశాంక్. మానుకనాగరాజు. చిగుర్ల గిరీష్ భవాని దీక్ష పరులు భక్తులకు ఏర్పాట్లు చేశారు. భక్తులకు వల్లికొండ రుక్మిణి నర్సయ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో దుర్గ మాత వద్ద భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండపల్లి యువసేన యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులకు గంప ఆంజనేయులు ఉమా రాణి దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నాం

మంత్రి సహకారంతో మంథని అభివృద్ధి
ఓర్వలేకనే మంత్రిపై అసత్యపు ఆరోపణలు
మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నామని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం మంథని మున్సిపల్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్రలో సద్దుల బతుకమ్మను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలని సూచించారు. దసరా పండుగ ఏర్పాట్లను మంథని మున్సిపల్ పాలకవర్గం పర్యవేక్షి స్తుందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మిట్ట మధ్యాహ్నం తమ్మి చెరువు కట్టను సందర్శించి, వీధి దీపాలు లేవు అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించడం జరిగిందని, పుష్కర ఘాటు వద్ద అత్యంత సర్వ సుందరంగా తీర్చిదితే కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు. బాహుబలి సెట్, కాశీ నుండి పండితులను రప్పించి పుష్కరాలను విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. గతంలో మంథని ఎంత మేరకు అభివృద్ధి చెందింది, ప్రస్తుతం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ప్రతి చిన్న పనికి ప్రజల నుండి కమిషన్లు తీసుకునేవారని, మా పాలకవర్గ సభ్యులు ప్రజల సమస్యను ప్రజలచేతకు వెళ్లి పరిష్కరిస్తున్నట్లు గుర్తు చేశారు. చెత్త మీద కమిషన్లు మా పాలకవర్గ సభ్యులు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల వరకు ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తి చేస్తేనే ఓట్లు అడుగుతామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టర్లు సగం వరకే పనులు చేసి ఎందుకు వదిలిసారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ కార్యదర్శి శ్రీనుబాబు, మున్సిపల్ పాలకవర్గం పైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. చెరువుల వద్ద వీధి దీపాలు రాత్రి వెలుగుతాయని పగలు కాదని సూచించారు. గత ప్రభుత్వం కాలంలో 70 శాతం పనులే ఎందుకు పూర్తయ్యాయన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గంగపురిలో డార్మెటరీ వచ్చే రెండు నెలలు పూర్తవుతుందని దాని ద్వారా సుమారుగా 300 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులలో నైపుణ్యం వెలికితీయడానికి డ్రీమ్ స్టార్ట్ రైజ్ సంస్థ నెలకొల్పడం జరిగిందని తెలిపారు. మంథని అభివృద్ధి యే ధ్యేయంగా పనిచేస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పైన ఆరోపణలు చేస్తే సహించమని పేర్కొన్నారు. చెత్త ద్వారా మున్సిపల్ పాలకవర్గం ఆదాయం సంపాదించిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. ఇప్పటికైనా చౌకబారు ఆరోపణలు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణ చేసిన మంత్రి దుద్దిల్ల

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన చిందం శంకర్ భార్య శారద అనారోగ్యంతో మృతి చెందింది.వారు ఆసుపత్రి బిల్లులు, సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేయాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు, పార్టీ లకు అతీతంగా అండగా నిలుస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు భాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు తదితరులు ఉన్నారు.

వైద్య సిబ్బంది పనితీరు మరింత మెరుగు పరుచుకోవాలి

-రాష్ట్ర సంచాలకులు డా.రవీందర్‌నాయక్

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:





వైద్య సిబ్బంది తమ పనితీరును మరింత మెరుగుపరుచుకొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందివ్వాలని వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర సంచాలకులు డా.రవీందర్‌నాయక్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని ఓపీ విభాగం ల్యాబరేటరి ఫార్మసి, మందులు నిల్వ చేసిన గదితో పాటు రిజిస్టర్ రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో పలు గదులు తిరిగి ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు వస్తువులు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. అనంతరం జిల్లాకు సిబంధించిన వివిధ కారయక్రమాల ప్రోగ్రామ్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. జాతీయ ఆరోగ్య మిషనత్‌తో పాటు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. దీని కోసం జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. లెప్రసి, డిటెక్షన్ క్యాంపెన్ కార్యచరణ జరగాలన్నారు. అలాగే హై రిస్క్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సిబ్బంది తమ యొక్క రోజు వారి పనితీరు నిరంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు అందుబాటులో ఉన్న పరీక్షలు చేసి మందులు పంపిణి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రాజిరెడ్డి, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్, ప్రోగ్రామ్ అధికారులు డా.షాజీదా, ఇక్టిదార్‌అహ్మద్, డా.అరుణ్‌జోషి, వైద్యధికారిని డా.సరోజ, మీడియా అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, సిహెచ్‌వో భద్రయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మంథని వార్త

ముత్తారం మండలానికి రూ.2.52కోట్ల నిధులు మంజూరు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలానికి రూ.2.52కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో వివిజి రామ్ (ఎంజిఎన్ ఆర్ జిఎ) 2026!!27 నిధుల నుంచి మండలంలోని అన్ని గ్రామాలకు అంగన్‌వాడీ భవనాలు, ఎస్ హెచ్ జి మహిళా గ్రూప్ (విఓ) బిల్డింగ్‌ల నిర్మాణం కోసం ఈ నిధులు మంజూరు అయ్యినట్లు తెలిపారు. మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మవారి దయతో అందరూ చల్లంగా ఉండాలి

ముత్తారం, ప్రభాతవార్త:



అమ్మవారి దయతో అందరూ చల్లంగా ఉండాలని ముత్తారం మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ వేడుకున్నారు. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతనుఆయన దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను, పోతారం బిఆరఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టం గట్టయ్య, కేశనపల్లి గ్రామస్తులున్నారు.

దుర్గమ్మ సన్నిధిలో చండీ యాగం

రామగిరి ప్రభాతవార్త



కమాన్‌పూర్ పంచాయతీ పరిధిలోని బాపూజీనగర్ లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం బాపూజీ నగర్ కమాన్ పూర్ శ్రీ రోడ్ వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపం వద్ద చండీ యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గామాత విగ్రహం వద్ద వేద పండితులు గడియారం మనోజ్ శర్మ ఆధ్వర్యంలో చండీ యాగం లో నెయ్యి పోస్తూ వేద మంత్రోచ్చారలతో పూజలు చేశారు.అమ్మవారి అనుగ్రహం కోసం ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ యాగం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. యాగం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత ముప్పిడి నేహా బాలకృష్ణ , తోట కమల వీరయ్య, రాచకొండ శ్రీనివాస్, దాసరి సతీష్, బోయిని సంతోష్, కీర్తి వంశీ, గోగుల అఖిలేష్, తోట రమేష్, ఆవునూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాభవాని ఆలయంలో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

శ్రీరాములపల్లిలో శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న 30వ శరన్నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చిత్రపటం అందజేసిశాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు .అమ్మవారి దివ్యఅనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మాజీ మంత్రి ఆకాంక్షి చారు.ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రితో పాటు స్థానిక సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ జలేంధర్,



ఉపసర్పంచ్ గడ్డం రాజేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు తాండ్ర ఆత్మచరణ్ రావు, మాజీ సర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, కిషన్, వార్డు సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, మండల బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై ప్రజలకు ఎస్సై అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలం రామభద్రునిపల్లి గ్రామంలో ముందస్తు దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మండల ఎస్సై కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలను ప్రజలందరూ సమన్వయంతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.అనంతరం సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని



సూచించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశవేణి కుమార్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు

తెలిపిన భోజేందర్ రెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త

గొల్లపల్లి మండలం శంకర్రావుపేట గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, ప్రవాస భారతీయుడు ఎడమల భోజేందర్ రెడ్డి మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ దసరా పండుగను ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షి చారు .దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాలు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమాభిమానాలు, ఐకమత్యంతో మెలుగుతూ గ్రామాల అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.దుర్గామాత ఆశీస్సులు గొల్లపల్లి మండల ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఎడమల భోజేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

వెళ్ళిరా బతుకమ్మ.. మళ్ళీ రావమ్మా

!గొల్లపల్లి మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

వెళ్ళిరా బతుకమ్మ.. మళ్ళీ రావమ్మా.. పోయిరా బతుకమ్మ.. మళ్ళీ రావమ్మా అంటూ ఆడపడుచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్, మల్లన్నపేట, శంకర్రావుపేట తదితర గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు.వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేశారు. అనంతరం మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.వేడుకల అనంతరం బతుకమ్మలను



సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేసి, ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటూ సంతోషంగా పండుగను ముగించారు. బతుకమ్మకు వీడ్కోలు పలుకుతూ.. వచ్చే ఏడాది మళ్లీ రావాలని ఆడపడుచులు ప్రార్థించారు. దీంతో గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు సందడిగా ముగిశాయి.

రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి విజయానికి కృషి చేయాలి

-ఎంపీ బాలరాంనాయక్

బయ్యారం,ప్రభాతవార్త,అక్టోబర్19:

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బాలరాంనాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీతారాం రెడ్డితో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖమ్మం,నల్గొండ, వరంగల్ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీ బాలరాంనాయక్ పిలుపునిచ్చారు.గ్రాడ్యుయేట్ ఓటర్లను నేరుగా కలిసి,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సర్వోత్తంరెడ్డి విజయానికి శ్రమించాలని ఆయన కోరారు.ఈ



కార్యక్రమంలో వార్డు సభ్యులు పసుపులేటి సతీష్,దనసరి వీరభద్రం,సొసైటీ డైరెక్టర్ కళింగరెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఆడపడుచులకు కోలల పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని ఆడపడుచులందరికీ యూత్ నాయకుడు అవారి చందు కోలలను పంపిణీ చేశారు. గ్రామంలోని మహిళలందరికీ సరిపడా కోలలను అందజేసి బతుకమ్మ వేడుకల్లో సంప్రదాయ ఆటలకు ప్రోత్సాహం అందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలందరికీ కోలలు పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మీ మల్లారెడ్డి, వార్డు సభ్యులు, యూత్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

బుగ్గారం మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

పూలనే దేవతగా కొలిచే ఏకైక పండుగ

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండలం లోని వివిధ గ్రామాలలో సోమవారం రోజున చిన్న పెద్దన్న లేకుండా సంస్కృతి సంప్రదాయాల ప్రతీకగా ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. గ్రామాలను పూలతో పేర్చినట్టు కన్నుల విందుగా శోభాయమానంగా సంతరించుకున్నట్లు రకరకాల పూలను తెచ్చి పేర్చి పూలనే దేవతగా కొలిచే ఏకైక పండుగనే బతుకమ్మ చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కలిసి సంస్కృతి సంప్రదాయాల ప్రకారం అందరూ కలిసి ఒక వల యంగా ఏర్పడి చప్పట్లతో ఆడుతూ పాడుతూ లయ తిరుగుతూ అడుగులు వేస్తూ తొమ్మిది రోజులు ఆడుతూ చివరి రోజు బతుకమ్మకు వీడుకోలు పలుకుతూ పోయిరా బతుకమ్మ మళ్ళీ రావమ్మా అంటూ బతుకమ్మను సాగనంపారు. ఈ పండుగ కార్యక్రమంలో సర్పంచి నక్క రాజవ్వ, ఉపసర్పంచి జంగ లావణ్య శ్రీనివాస్, వివిధ రాజకీయ నాయకుడు చిన్న పెద్ద అందరు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకుని ప్లెక్సీ ధ్వంసం.



వీణవంక,ప్రభాతవార్త:

వీణవంక మండలము చల్లూరు గ్రామములో అదే గ్రామస్థుడైన అధికార పార్టీ కి చెందిన నేత ఎలవేని సమ్మయ్య సద్దుల బతుకమ్మ శుభాకాంక్షల ప్లెక్సీని ఆదివారం స్థానిక గ్రామ పంచాయతీ ముందు ఏర్పాటు చేయగా,గుర్తులు తెలియని వ్యక్తులు ఆ ప్లెక్షీ నీ ధ్వంసం చేశారు. సోమవారం అసలు ప్లెక్సీ ధ్వంసంకు కారకులైనా వ్యక్తుల ను గుర్తించేందుకు సి సి కెమెరాల అవసరం ఏర్పడగా ,వాటిని పరిశీలించగా ,కెమెరాలు పనిచేయకపోవడంతో ఆయన ఆవేదనకు గురయ్యారు.కాగా స్థానికి నేతలు ఆశ్చర్యానికి గురయ్యారు.

సింగరేణి అధికారులకు వేతన వరం!

కోల్ ఇండియా స్థాయికి పే స్కేళ్ల అప్‌గ్రేడేషన్
2017 జనవరి 1 నుంచి వర్తింపు
సెప్టెంబరు 25 నుంచి ఆర్థిక ప్రయోజనాలు
360వ బోర్డు సమావేశంలో ఆమోదం

గోదావరిఖని, ప్రభాత వార్త: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల వేతన శ్రేణుల అప్‌గ్రేడేషన్‌కు ఆమోదం లభించినట్లు అందిన సమాచారం వెల్లడిస్తోంది. కోల్ ఇండియా లిమిటెడ్ అధికారులకు అమలవుతున్న పే స్కేళ్లకు సమానంగా సింగరేణిలో బోర్డు స్థాయి కంటే దిగువన ఉన్న ఎగ్జిక్యూటివ్ అధికారుల వేతన శ్రేణులను సవరించాలని సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ నిర్ణయించినట్లు పేర్కొంటున్నారు. బోర్డు 360వ సమావేశంలో ఈ అంశానికి ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయం అమలులోకి వస్తే వివిధ గ్రేడ్ల అధికారుల మూల వేతన శ్రేణుల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. దసరా పండుగ సమయంలో వెలువడినట్లు చెబుతున్న ఈ నిర్ణయం అధికారుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, దీనికి సంబంధించిన పూర్తి అధికారిక సర్క్యులర్‌ను పరిశీలించిన తర్వాతే అమలు నిబంధనలు, ఆర్థిక ప్రయోజనాలపై స్పష్టత రానుంది.అందిన వివరాల ప్రకారం ఈ1 నుంచి ఈ7 వరకు వివిధ గ్రేడ్లకు సవరించిన పే స్కేళ్లను ప్రతిపాదించారు. ఈ1 గ్రేడ్‌కు ప్రస్తుతం ఉన్న రూ.40,000-1,40,000 వేతన శ్రేణిని రూ.60,000-1,80,000కు పెంచినట్లు పేర్కొన్నారు. ఈ2 గ్రేడ్‌కు రూ.50,000-1,60,000 నుంచి రూ.70,000-2,00,000కు, ఈ3 గ్రేడ్‌కు రూ.60,000-1,80,000 నుంచి రూ.80,000- 2,20,000కు సవరించినట్లు వివరాలు సూచిస్తున్నాయి. ఈ4 గ్రేడ్‌కు రూ.70,000-2,00,000 నుంచి రూ.90,000- 2,40,000కు, ఈ5 గ్రేడ్‌కు రూ.80,000- 2,20,000 నుంచి రూ.1,00,000- 2,60,000కు మార్పు చేసినట్లు పేర్కొన్నారు. ఈ6 గ్రేడ్‌కు రూ.90,000-2,40,000 నుంచి రూ.1,20,000-2,80,000కు, ఈ7 గ్రేడ్‌కు రూ.1,00,000-2,60,000 నుంచి రూ.1,20,000-2,80,000కు వేతన శ్రేణులను సవరించినట్లు సమాచారం. ఇవి మూల వేతన శ్రేణులే కాగా, వ్యక్తిగతంగా ఎంత వేతనం పెరుగుతుందనేది సంబంధిత అధికారుల ప్రస్తుత వేతన స్థాయి, పే ఫిక్సేషన్ నిబంధనలపై ఆధారపడి ఉంటుంది.సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారుల పే స్కేళ్లను కోల్ ఇండియా లిమిటెడ్ అధికారుల వేతన శ్రేణులతో సమానంగా తీసుకురావడమే ఈ సవరణల ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. బోర్డు స్థాయి కంటే దిగువన ఉన్న అధికారులకు ఈ మార్పులు వర్తించే అవకాశం ఉంది. సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ అధికారులకు గ్రేడ్ ఆధారంగా వేతన నిర్ధారణ జరుగుతుంది. సవరించిన పే స్కేళ్ల అమలుతో వేతన నిర్మాణంలో మార్పులు చోటుచేసుకున్నప్పటికీ, ప్రతి అధికారికి వర్తించే మొత్తం ప్రయోజనం ఒకేలా ఉండకపోవచ్చు. ప్రస్తుత మూల వేతనం, ఇంక్రిమెంట్లు, ఇతర అనుబంధ నిబంధనలు ఇందులో కీలకంగా ఉంటాయి. అందువల్ల అప్‌గ్రేడేషన్ పరిధి, అర్హతలు, వేతన నిర్ధారణ విధానం వంటి వివరాలపై అధికారిక ఉత్తర్వులు స్పష్టత ఇవ్వనున్నాయి.సవరించిన పే స్కేళ్లు 2017 జనవరి 1 నుంచి వర్తిస్తాయని, ఆర్థికపరమైన ప్రయోజనాలు మాత్రం 2026 సెప్టెంబరు 25 నుంచి అమలులోకి వస్తాయని అందిన సమాచారం పేర్కొంటోంది. ఈ రెండు తేదీల మధ్య ఉన్న వ్యత్యాసం నేపథ్యంలో వేతన నిర్ధారణ, బకాయిలు, ఇతర ప్రయోజనాలపై చర్చకు అవకాశం ఉంది. అయితే, 2017 నుంచి వేతన శ్రేణి వర్తింపు అంటే ఆ తేదీ నుంచి అన్ని ఆర్థిక బకాయిలు చెల్లిస్తారనే అర్థం కాదు. ఆర్థిక ప్రయోజనాల అమలు తేదీ, బకాయిల అర్హత, చెల్లింపు విధానం అధికారిక సర్క్యులర్‌లోని నిబంధనల ప్రకారమే నిర్ణయించబడతాయి. అందువల్ల అధికారులు తమకు వర్తించే ప్రయోజనాలను నిర్ధారించుకునేందుకు సంస్థ జారీ చేసిన ఉత్తర్వులను పరిశీలించాల్సి ఉంటుంది. మరోవైపు, దసరా సందర్భంగా సింగరేణి శాశ్వత కార్మికులకు రూ.1,53, 912 లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికులకు రూ.5, 500 బోనస్ ప్రకటించినట్లు అందిన సమాచారం పేర్కొంటోంది. అధికారుల పే స్కేళ్ల అప్‌గ్రేడేషన్, కార్మికుల లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికుల బోనస్ వేర్వేరు అంశాలు. వీటికి సంబంధించిన ప్రకటనలు, అర్హతలు, చెల్లింపు తేదీలను విడివిడిగా నిర్ధారించాలి. సింగరేణి అధికారుల వేతన సవరణకు సంబంధించిన పూర్తి సర్క్యులర్ అందుబాటులోకి వస్తే, ఏయే గ్రేడ్లకు ఎంత మేర ప్రయోజనం కలుగుతుంది, ఎప్పటి నుంచి ఏ విధంగా అమలవుతుంది అనే అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



అంజన్నను దర్శించుకున్న
హైకోర్టు న్యాయమూర్తి

మల్యాల, ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణు గోపాల్ దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధి లో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం శ్రీ స్వామి వారి శేష వస్త్రాన్ని, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు, కార్యక్రమంలో ఆలయ పరిశీలకులు లక్ష్మారెడ్డి, ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రామచంద్ర ప్రసాద్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లాలో ఆయుష్ విభాగంలో 6 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష : అక్టోబర్ 22 నుంచి 27 వరకు దరఖాస్తుల స్వీకరణ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ కింద ఆయుష్ ప్రజారోగ్య కార్యక్రమాల నిర్వహణకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 6 పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 3, ఫార్మాసిస్ట్, సైకోసోషల్ కౌన్సెలర్, యోగా ప్రొఫెషనల్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. మెడికల్ ఆఫీసర్‌కు నెలకు రూ.40,000, ఫార్మాసిస్ట్‌కు రూ.15,000, యోగా ప్రొఫెషనల్‌కు రూ.28,000 వేతనం చెల్లిస్తారు. సైకోసోషల్ కౌన్సెలర్‌కు ఒక్కో సెషన్‌కు రూ.500 చొప్పున, ఏడాదికి కనీసం 200 విజిట్స్ ఆధారంగా చెల్లింపు ఉంటుంది. మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఆయుర్వేదం, యునాని, హోమియోపతి లేదా నేచురోపతిలో గుర్తింపు పొందిన డిగ్రీతో పాటు ఏడాది ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలి. ఫార్మాసిస్ట్ పోస్టుకు డి.ఫార్మసీ, బి.ఫార్మసీ లేదా ఫార్మాడి ఉత్తీర్ణతతో పాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. సైకోసోషల్ కౌన్సెలర్‌కు మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్‌లో పీజీ డిగ్రీ, యోగా ప్రొఫెషనల్‌కు నేచురోపతి డిగ్రీ లేదా డిప్లొమా ఇన్ నేచురోపతి అండ్ యోగిక్ సైన్సెస్ అర్హతగా పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాల వయోసడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫారమ్, పూర్తి వివరాలను పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://www.peddapalli.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రూ.300 దరఖాస్తు రుసుమును ఎస్‌బీఐ డీడీ ద్వారా "గవర్న మెంట్ హోమియో డిస్పెన్సరీ ధర్మారం" పేరుతో తీసి దరఖాస్తుకు జతచేయాలి. అక్టోబర్ 22 నుంచి 27 వరకు ఉదయం 10.30 నుంచి సాయం త్రం 5 గంటల వరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నేరుగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా దరఖాస్తులు సమర్పించాలి. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించరు. పదో తరగతి, ఇంటర్మీడియట్, అర్హత పరీక్ష సర్టిఫికెట్లు, మార్కుల మెమోలు, సంబంధిత రిజిస్ట్రేషన్, కుల ధృవీకరణ, స్టడీ లేదా రెసిడెన్స్ సర్టిఫికెట్లు, వర్తించే ఇతర ధృవపత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతచేయాలి. అర్హత పరీక్షల్లో సాధించిన మార్కులు, వెయిటేజీ, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఎంపిక చేసి మెరిట్ జాబితాను జిల్లా వెబ్‌సైట్‌లో ప్రకటిస్తామని



మల్యాల ప్రజావాణికి స్పందన కరువు

మల్యాల, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల స్థాయిలో ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా సోమవారం మల్యాల లో ప్రజావాణికి స్పందన కరువైంది, మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి, ఎంపిడిఓ స్వాతితో పాటు తహసిల్దార్ గడ్డమీద శ్రీనివాస్ తోపాటు కొద్దిమంది మండల స్థాయి అధికారులు మాత్రమే హాజరయ్యారు, కాగా, ఒక వ్యక్తి మాత్రమే ప్రజావాణికి వచ్చి రెవెన్యూ సంబంధిత సమస్యపై అధికారులకు తన సమస్యపై వినతి పత్రం అందజేశారు, ప్రతి సోమవారం మండల కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో స్వాతి కోరారు,

స్వర్గీయ చింతకుంట సుధాకర్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

విజేత జూలపల్లి జట్టు.. రన్నరప్‌గా ధూళికట్ట



జట్టుజూలపల్లి,ప్రభాతవార్త: పెద్దపల్లి నియోజకవర్గంలోని జూలపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో స్వర్గీయ చింతకుంట సుధాకర్ రావు స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన ఆయన, విజేతగా నిలిచిన జూలపల్లి జట్టుకు మొదటి బహుమతి, ద్వితీయ స్థానంలో నిలిచిన ధూళికట్ట జట్టుకు రెండో బహుమతి అందజేశారు.అనంతరం క్రీడాకారులను అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన నిర్వాహకులను ప్రభుత్వ విప్ విజయరమణా రావు అభినందించారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం, యువత క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోశాలు,సింగిల్ విండో చైర్మన్లు లోక జలపతి రెడ్డి,పుల్లూరి వేణుగోపాల్ రావు,జూలపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కందుకూరి అంజయ్య,కీచులాట పల్లి సర్పంచ్ మెండే తిరుపతి యాదవ్,పలు గ్రామాల ఉప సర్పంచులు కొప్పుల మహేష్,దాడి మనోహర్,కోరుకంటి హరికిషన్,వార్డు సభ్యులు ఆవుల రాజు, సింగిల్ విండో డైరెక్టర్లు సిరికొండ కొమరయ్య,పొట్యాల బీరయ్య,రాములు,బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి సామి,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,అమరగాని సాయి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,జూలపల్లి మండల సోషల్ మీడియా కొప్పుల శ్రావణ్,మెండే హరీష్, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు మల్లెత్తుల సంతోష్ కుమార్,కొమ్మ సతీష్, కార్యకర్తలు,క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

